01ATP11F_01ATP11F.qxd 11-04-2026 PM 11:23 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 12 ఏప్రిల్ 2026 పేజీలు : 04

ఘనంగా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

నివాళులు అర్పిస్తున్న జిల్లా కలెక్టర్, ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, గ్రంధాలయ చైర్మన్ వడ్డే వెంకట్, ఇతర ప్రజాప్రతినిధులు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకల సందర్భంగా శనివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ప్రజాపరిషత్ ప్రాంగణంలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లాపల్లవి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్ తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా పరిషత్ ప్రాంగణంలోని డిపీఆర్సీ మీటింగ్ హాల్‌లో జయంతోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్, జడ్పి చైర్ పర్సన్, ఆర్టీసీ జోనల్ చైర్మన్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్, తదితరులు నివాళులు అర్పించారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జ్యోతిబా పూలే చెప్పినది విద్యపై దృష్టి పెట్టాలన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన మహానుభావులు మహాత్మ జ్యోతి బాపూలే.. ఆదర్శనీయులన్నారు. జిల్లాలో ప్రతి నెల సివిల్ రైట్స్ డే నిర్వహిస్తున్నామని, అంటరానితనం ఉన్న చోట్ల ఖచ్చితంగా సివిల్ రైట్స్ డేని నిర్వహించి అందులో తాము కూడా పాల్గొంటా మన్నారు. ప్రతి ఒక్కరూ పాఠశాలకు వెళ్ళాలని, బాగా చదువుకోవాలని, తన జీవితం కూడా విద్య వల్లే మారిందని, తాను ఈ స్థాయిలో ఉండేందుకు విద్య ఎంతగానో తోడ్పడిందన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్, పూలే చూపిన బాటలో నడవాలన్నారు. సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేందుకోసం 100 రోజుల యాక్షన్ ప్లాన్ చేశామన్నారు. రెసిడెన్షియల్ స్కూల్‌లలో అన్ని సీట్లు పూర్తి అయ్యేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాబోయే అకడమిక్ ఏడాదిలో అన్ని సీట్లు పూర్తి చేయాలని, అన్ని రెసిడెన్షియల్ స్కూల్స్‌లలో మరుగుదొడ్ల సౌకర్యం కల్పిస్తామన్నారు. అదేవిధంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్, ఆర్టీసీ జోనల్ చైర్మన్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్, ఇతర డైరెక్టర్లు మాట్లాడుతూ..మహాత్మా జ్యోతిబా పూలే జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ.. పూలే బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచారని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి బీసీ వెల్ఫేర్ డిడి, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి జి.రామసుబ్బారెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్లు ఈశ్వరయ్య, పిఎల్ఎన్.మూర్తి, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ పవన్ కుమార్, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంగాచారి, పద్మశాలి ఫెడరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహులు, శాప్ డైరెక్టర్ బొమ్మనేని శివ, నాయి బ్రాహ్మణ డైరెక్టర్లు ఆదినారాయణ, కడియాల కొండన్న, దూదేకుల ఫెడరేషన్ డైరెక్టర్ ఇమామ్ హుస్సేన్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, ఏపీఐఐసి కార్పొరేషన్ డైరెక్టర్ చల్లా లక్ష్మిప్రసాద్, జిల్లా గ్రంధాలయం సంస్థ సెక్రెటరీ కమ్మన్న, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, ఆయా సంఘాల నాయకులు, అసిస్టెంట్ బీసి వెల్ఫేర్ ఆఫీసర్లు రంగమ్మ, గంగాద్రి, మస్తాన్, బీసీ హాస్టల్స్ వార్డెన్లు, ఆయా శాఖల అధికారులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

- ఊళ్లను మేస్తున్న 'భూ' బకాసురులు
- అధికారమే అండ..కొనసాగుతున్న దౌర్జన్యకాండ..
- కొమ్ముకాస్తున్న అధికారం..తప్పుదాస్తున్న యంత్రాంగం..
- మేము చెప్పిందే ధర..మేము పంపిందే వాహనమంటున్న మాఫియా

మట్టి దోపిడీకి గురవుతున్న సి.లక్షుంపల్లిలో సర్వే నం.106లోని దేవుని మాన్యం

డబ్బు కోసం మట్టి తింటున్నారు

యాడికి(తాడిపత్రి), ఏప్రిల్ 11, ప్రభాతవార్త

యాడికి మండలంలో పెద్ద ఎత్తున మట్టి తోడేళ్లు మొహరించాయి.ఎక్కడ పడితే అక్కడ అడ్డగోలుగా తవ్వేస్తూ చెరువులు,మాన్యాలు,వంకల్లో స్వైర విహారం చేస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ భూమిని భారీ యంత్రాలతో చీల్చుతున్నారు. డబ్బు కోసం 'మట్టి' తింటూ రోజుకు వందలాది టిప్పర్లు, ట్రాక్టర్లు నింపి తరలించుకు పోతున్నారు. మట్టి అక్రమ రవాణాకు రాయలచెరువు చెరువు, చెరువు పక్కన గుట్టలు, సి.లక్షుంపల్లి మాన్యం, పెద్దపేట వంక, యాడికి భైరవ కొండ, పిన్నేపల్లి చెరువు తదితర ప్రాంతాలు కేంద్రాలుగా మారాయి. ప్రకృతి వనరులను అడ్డగోలుగా దోచేస్తున్నా ప్రశ్నించేవారే కరవయ్యారు. మట్టి మాఫియా ధాటికి చెరువులు, మాన్యాలు, కొండలు, గుట్టలు, వంకలు మాయమవుతున్నా అధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడటం లేదు. సామాన్యుల ఫిర్యాదులను సైతం బుట్టదాఖలు చేస్తుండటంతో ఈ మట్టి దోపిడీ నిర్విరామంగా సాగుతోంది. ఈ మాఫియా ముఖ్యులంతా అధికార పార్టీ నాయకుల అనుచరులేనని బహిరంగ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తాము చెప్పిన ధరకే మట్టి

మిగతా 2లో...

అక్రమాలకే అధికారుల వత్తాసు

-సతీష్, బాధిత రైతు, పెద్దపేట

నా భూమి పక్కనే ఉన్న వంకతో పాటు నా భూమిని కూడా మట్టికోసం తవ్వేశారు. తవ్వేన వ్యక్తిపైనా వాహనాలపైనా పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తే అక్రమ తవ్వకాలకు పాల్పడిన వ్యక్తికే వత్తాసు పలుకుతున్నారు.నా భూమిని కూడా వంక పోరంబోకు కింద చూపి ఫిర్యాదును ముగించేశారు. నేను తిరిగి ఫిర్యాదు చేయగా ప్రస్తుతం మరోసారి విచారణ చేపట్టారు.

అక్రమ తవ్వకాలను చూపుతున్న బాధిత రైతు సతీష్

పెనుకొండను సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీగా చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేశాం

పెనుకొండ ఏప్రిల్ 11 ప్రభాతవార్త

పెనుకొండ నియోజకవర్గంతో పాటు పెనుకొండ పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, పట్టణ సేవలను మరింత సమర్థవం తంగా అందించడానికి పెనుకొండ నగర పంచాయితీని సెకెండ్ గ్రేడ్ మున్సి పాలిటీగా అప్‌గ్రేడ్ చేయడం అవసరమని యస్. సవిత బి.సి. సంక్షేమ శాఖ మంత్రి తెలిపారు. శనివారం పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటన ద్వారా మంత్రి మాట్లాడుతూ పెనుకొండ నగర పంచాయతీ ని సెకండ్ గ్రేడ్ పురపాలక సంఘం చేయుటకు ప్రభుత్వ నియమ నిభంధనల మేరకు అన్నీ అర్హతలు ఉన్నందున ఈ మేరకు సంబంధిత ఉన్నతాధికారులతో ఇప్పటికే చర్చలు జరిపినట్లు, ప్రభుత్వానికి అతి త్వరలో ప్రతిపాదనలు సమర్పిస్తామని మంత్రి తెలిపారు. త్వరలోనే ఈ అంశంపై సానుకూల నిర్ణయం వెలువడేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పెనుకొండ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, పట్టణ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రి స్పష్టం చేశారు.ఈ అప్‌గ్రేడేషన్ ద్వారా పట్టణానికి మరింత నిధులు లభించి, ప్రజలకు సమగ్ర అభివృద్ధి కి సాధ్యమవుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు.

బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

కళ్యాణదుర్గంలో విమానయాన పరిశ్రమలకు అడుగులు?

- తిమ్మసముద్రం ఇండస్ట్రియల్ ఏరియాలో ఏరోస్పేస్ యూనిట్లకు ప్రతిపాదనలు

కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో చర్చిస్తున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని తనయుడు యశ్వంత్ చౌదరి, అవినాష్

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

అనంతపురం జిల్లాలో వెనుకబడిన ప్రాంతంగా గుర్తింపు పొందిన కళ్యాణదుర్గం నియోజకవర్గ అభివృద్ధి దిశగా కీలక చర్యలు ప్రారంభమవుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుతో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కుటుంబ సభ్యులు సమావేశమై విమానయాన పరిశ్రమల స్థాపనపై చర్చలు జరపడం ప్రాధాన్యత సంతరించుకుంది. శనివారం శ్రీకాకుళంలోని మంత్రి నివాసంలో జరిగిన ఈ భేటీలో, ఎమ్మెల్యే తనయుడు మరియు ఎస్సార్ కస్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ యశ్వంత్ చౌదరి, మేనల్లుడు అవినాష్ పాల్గొన్నారు. కళ్యాణదుర్గం మండల పరిధిలోని తిమ్మసముద్రం గ్రామం వద్ద సుమారు 1,100 ఎకరాల భూమిని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (తిశిఐడి) ఆధ్వర్యంలో పరిశ్రమల కోసం ఇప్పటికే సిద్ధం చేసిన విషయాన్ని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రాంతంలో ఏరోస్పేస్, ఫ్లయింగ్ వాహనాల తయారీ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని వివరించారు. ఇందుకు అవసరమైన కేంద్ర ప్రభుత్వ సహకారం అందించాలని కోరారు. పరిశ్రమలు ఏర్పడితే స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కలుగుతాయని, ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయని వారు తెలిపారు. కళ్యాణదుర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సురేంద్రబాబు చేస్తున్న కృషికి కుటుంబ సభ్యులు కూడా చొరవ చూపడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ముందుకు వస్తే, ఈ వెనుకబడిన ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని ప్రజలు భావిస్తున్నారు. మొత్తానికి, విమానయాన రంగంలో పెట్టుబడులు ఆకర్షించగలిగితే కళ్యాణదుర్గం భవిష్యత్తు మారే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

సాగునీటి ప్రాజెక్టులపై బహిరంగ చర్చకు సిద్ధమా?

- వైసీపీ నేతలకు టిటిడి బోర్డు సభ్యులు, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు సవాల్

- మావిగన్ పేరుతో వైయస్ జగన్ కొత్త నాటకం

అనంతపురం క్రైం, ఏప్రిల్ 11, (ప్రభాతవార్త)

గతంలో రాష్ట్రానికి రూ.12 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టిన వైసీపీ కనీసం రూ.2 వేల కోట్లు కూడా సీమ సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేయలేదని మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు మండిపడ్డారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో తామేదో చేసామని గొప్పలు చెప్పుకుంటున్నారని , రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల విషయంలో బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ ఆయన వైసీపీ నేతలకు సవాల్ చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో కష్టపడి రాష్ట్ర రాజధానిగా అమరావతి కి చట్టబద్ధత కల్పిస్తే వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రము మావిగన్ పేరుతో కొత్త నాటకానికి తెరదీశాడని, ప్రజల్ని మభ్యపెట్టి ఎందుకు ప్రయత్నిస్తున్నాడని ఆయన ధ్వజమెత్తారు. శనివారం రహదారులు భవనాల శాఖ అతిథి గృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసిపి నేతలు సీమ అభివృద్ధికి ఏమీ చేయకున్నా ఇప్పుడు సిగ్గులేకుండా తమ పార్టీ పై,తమ నేతలు పై విమర్శలు చేస్తున్నారన్నారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి మీరు చేశారో మేము చేసామో తేల్చుకునేందుకు దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను మేము ఆపేశామని ఎలా అంటారని ఆయన ప్రశ్నించారు. గత టీడీపీ హయాంలో హంద్రీ నీవా కోసం ఏకంగా రూ. 12,500 కోట్లు ఖర్చు చేశామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆగిపోయిన హంద్రీ నీవా పనులకు వేగం పెంచారన్నారు. 190 రోజుల్లోనే సీమకు 40 టీఎంసీల కృష్ణా జలాలను అందించామన్నారు. మడకశిర నియోజకవర్గం అంతా సాగునీరందేలా హంద్రీ నీవా పనులు వేగం పుంజుకున్నాయన్నారు. సాగు నీటి ప్రాజెక్టులపై శ్రద్ధ వహించి, నిధులు కేటాయించిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి నిర్మాణం, పారిశ్రామిక అభివృద్ధిపై వైసీపీ ఆడుతున్న డ్రామాలను ఎమ్మెస్ రాజు ఎండగట్టారు. కడప మాజీ ఎంపీ వైఎస్ వివేకానంద రెడ్డిని దారుణంగా చంపి టీడీపీపై నెట్టేసిన నీచమైన చరిత్ర వైసీపీదన్నారు. అమరావతిలో ఇల్లు కట్టుకుంటానని నమ్మించిన వైయస్ జగన్ తీరా సీఎం అయ్యాక మూడు రాజధానుల పేరుతో ప్రజలను మోసం చేశారన్నారు. ఇప్పుడు ఖిమావిగాన్‌ఖి అంటూ కొత్త డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ఆంధ్రుల ఆత్మగౌరవం మన అమరావతి అని, రాజధానిగా కాకుండా ప్రపంచం గర్వించదగ్గ విశ్వనగరంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీఎం చంద్రబాబు విజన్ వల్ల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి క్యూ కడుతున్నారన్నారు. అదానీ, అంబానీ లాంటి దిగ్గజ సంస్థలతో దాదాపు రూ.4 లక్షల కోట్ల రూపాయల పారిశ్రామిక పనులకు ఎంఓయులు చేసుకున్నామన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా లో మడకశిరను ఇండస్ట్రియల్ హబ్‌గా మారుస్తామని, డ్రోన్ సిటీ ద్వారా లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. వెనుకబడిన మడకశిర నియోజకవర్గం రూపురేఖల్ని మారుస్తామని, సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టితో చేస్తున్న కార్యక్రమాలు మంచి ఫలితాలు రానున్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

నగర పరిధిలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్

- క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

4 >>

అనంతపురం బార్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా గాజుల పద్మజ

- గట్టి పోటీ ఇచ్చిన లాయర్ విశ్వనాథరెడ్డి - ఏడు ఓట్ల మెజారిటీతో అధ్యక్షురాలిగా పద్మజ ఎన్నిక

అనంతపురం, ఏప్రిల్ 11, (ప్రభాతవార్త బ్యూరో)

అనంతపురం బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గాజుల పద్మజ చరిత్ర సృష్టించింది. తొలి మహిళా అధ్యక్షురాలుగా ఎన్నిక కావడం విశేషం. మరో ఆసక్తికరమైన విషయం ఏమంటే అధ్యక్ష పదవికి గాజుల పద్మజ, విశ్వనాథ్ రెడ్డి మధ్య పోటాపోటీగా ఓట్ల లెక్కింపు జరిగింది. ఏడు ఓట్ల మెజారిటీతో పద్మజ గెలుపు సాధించింది. శుక్రవారం జరిగిన ఎన్నికల్లో 901 ఓటర్లకు గాను 733 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి పోటీపడిన గాజుల పద్మజకు (309 ఓట్లు), కే.విశ్వనాథ్ రెడ్డికి (302) ఓట్లు వచ్చాయి. ప్రధాన కార్యదర్శిగా ఆదిశేష రెడ్డి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి పదవిని పోటీ పడిన ఆదిశేషారెడ్డికి (382), కే.రాజేంద్ర ప్రసాద్(334 ఓట్లు) వచ్చాయి. జాయింట్ సెక్రటరీగా పోటీపడిన బి .ఆనంద్ కుమార్ కు 415 ఓట్లు రాగా జి మల్లికార్జున శర్మకు 295 ఓట్లు వచ్చాయి. దీంతో ఆనంద కుమార్ గెలిచినట్లు అయింది. ఎన్నికల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షురాలుగా గాజుల పద్మజ ఎన్నికవడం పట్ల పలువురూ న్యాయవాదులు అభినందనలు తెలియజేశారు.

ఉపాధి హామీ చట్టం నిర్వీర్యానికి కుట్ర

- నూతన చట్టాన్ని వ్యతిరేకిద్దాం, ఉద్యమిద్దాం - పాదయాత్రకు వైసిపి నేతల సంఘీభావం

రైతులు కూలీలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

నూతన ఉపాధి హామీ చట్టాన్ని వ్యతిరేకిస్తూ పాదయాత్ర చేస్తున్న సిపిఐ నేతలు

బత్తలపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో కరువు నెలకొన్న పరిస్థితులలో కూలీల బాగోగుల కోసం 20 సంవత్సరాల క్రితం తీసుకువచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేసేటందుకు కుట్రలు చేస్తున్నాయని వైసిపి,సిపిఐ నేతలు విమర్శించారు. శనివారం మండలంలోని కాటి కోటేశ్వర క్షేత్రం నుండి పాదయాత్ర రెండవ రోజు లింగారెడ్డిపల్లి, అనంతసాగరం, మాల్యవంతం మీదుగా కొనసాగింది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టంను నిర్వీర్యం చేస్తుండడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ చేపట్టిన పాదయాత్రకు అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీ రంగయ్య, అనంతపురం తాజా మాజీ మేయర్ వసీం,తదితరులు సంఘీభావం తెలిపి పాదయాత్రలో పాల్గొన్నారు. పాదయాత్ర మార్గమధ్యం లింగారెడ్డిపల్లి గ్రామంలో ప్రజలు కూలీలను ఉద్దేశించి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, అనంత వెంకట్రామిరెడ్డి,సాకే శైలజానాథ్, బికేఎంయు జాతీయ ప్రధాన కార్యదర్శి గుల్జార్ సింగ్ గురియ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య తదితరులు మాట్లాడుతూ కరువు పరిస్థితులను ఎదుర్కోవడానికి, వలసల నివారణకు తీసుకువచ్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్నాయని ధ్వజమెత్తారు. 20 ఏళ్ల క్రితం తీవ్ర కరువు దుర్భర పరిస్థితులలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం కూలీలకు ధైర్యం, భరోసా కలిపిస్తూ హక్కులతో కూడిన చట్టాన్ని తీసుకు వచ్చిందన్నారు. నేడు ఆ చట్టాన్ని రద్దుచేసి కూలీల హక్కులను కాల రాస్తున్నారని విమర్శించారు. కూలీలు ఇతర రాష్ట్రాలకు వలసలు వెళుతూ,పనులు లేక భూగర్భజరాలు అడుగంటి,పంటల దిగుబడి దక్కక రైతులు ఆత్మ హత్యలు చేసుకుంటున్న పరిస్థితులలో ఉపాధి హామీ పథకం అన్ని వర్గాలలో భరోసా నింపిందన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో విద్యుత్ చార్జీలకు వ్యతి రేకంగా రైతులు పోరాడుతుంటే రైతులను కాల్చి చంపించిన చరిత్ర చంద్ర బాబుది అన్నారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చిన రాష్ట్రంలో కరువు నెలకుంటుందని, చంద్రబాబు కరువు కవల పిల్లలని ఎద్దేవా చేశారు. రెండేళ్ల కాలంలోనే రాష్ట్ర ప్రభుత్వం లక్షల కోట్లు అప్పు చేసిందని ఉపాధి హామీ పథకంలో కూలీలకు 40 శాతం నిధులు చెల్లించకుండా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. గతంలో

మిగతా 2లో...

ఘనంగా మహాత్మా జ్యోతిభా పూలే జయంతి

మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

బర్జర్ పెయింట్స్ సంస్థ ప్రతినిధులను సన్మానిస్తున్న జిల్లా కలెక్టర్

శ్రీ సత్యసాయిజిల్లా, ఏప్రిల్ 11, ప్రభాతవార్త ప్రతినిధి

శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని కలెక్టరేట్ లో పీజీఆర్ఎస్ హాలు నందు మహాత్మా జ్యోతిభాపూలే జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, కుల సంఘాల నాయకులు మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టెకులోడు ఎం జె పి ఏ పి బి సి డబ్ల్యు ఆర్ పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్రవ్యాప్తంగా బీసీ పథకాల కోసం రూ.13,000 కోట్లు కేటాయించగా, శ్రీ సత్యసాయి జిల్లాలో విద్యార్థుల ఆర్.టి.ఎఫ్ కొరకు ప్రత్యేకంగా 24 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్ల, పవర్ లూమ్ వారికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల ఒక్కో కుటుంబానికి ఏడాదికి సుమారు 24,000 నుండి 26,000 వరకు ఆదా అవుతుందన్నారు. గనుల లీజులలో వడ్డెర కమ్యూనిటీకి 15 రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. వడ్డెరలు కోఆపరేటివ్ సొసైటీలుగా ఏర్పడి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.వివిధ వృత్తుల వారికి శిక్షణతో పాటు 1 లక్ష వరకు ఆర్థిక సాయం అందుతుందని వివరించారు. సీఎస్ఆర్ నిధులతో జిల్లాలోని వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పన మరియు మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా హిందూపురం నియోజకవర్గంలో 15 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టిన బర్జర్ పెయింట్స్ ప్రతినిధులు రాజేష్, దేవరాజులను కలెక్టర్ ఘనంగా సత్కరించారు. చివరగా, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, పేద కుటుంబాల ఆర్థిక ఎదుగుదలకు అందరూ సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ ఓ విజయసారధి, బీసీ సంక్షేమ అధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి,ఆర్డీఓ సువర్ణ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ బాను,సామకోటి అదినారాయణ, పత్తి చంద్ర శేఖర్, ఎన్.టి రామంజినమ్మ, వెంగమనాయుడు, భుక్య కాలే నాయక్, సోమ్లా నాయక్,వలిపి శ్రీనివాసులు, కులసంఘం నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన దృశ్యం

చిలమత్తూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

చిలమత్తూరు మండల పరిధిలోని దేమకేతేపల్లి జెడ్‌పిహెచ్ పాఠశాలలోని విద్యార్థులకు శనివారం వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణీ చేశారు. బస్సు సౌకర్యం లేక కిలోమీటర్ల దూరం నడిచి పాఠశాలకు వెళుతూ ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల సమస్యను గుర్తించిన విఎంఎం సభ్యులు స్పందించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ హెచ్‌ఎం మాధవరెడ్డి ఆధ్వర్యంలో 17 మంది విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు. దీంతో విద్యార్థులు సమయానికి పాఠశాలకు చేరుకునే అవకాశం కలగడంతో పాటు ప్రయాణం సులభంగా మారనుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీనరసింహప్ప, సుధ, విఎంఎం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాద వితరణకు రూ.25 వేలు విరాళం

లేపాక్షి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

విరాళం దాతను సన్మానిస్తున్న ట్రస్ట్ సభ్యులు

లేపాక్షి వీరభద్ర అన్న ప్రసాద సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న దాన కార్యక్రమానికి హిందూపురంకు చెందిన నరహరి నవీన్‌కుమార్ అన్నప్రసాద వితరణ కోసం 25 వేల రూపాయలను ట్రస్ట్ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల ఆకలి తీర్చే ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రసభ్యులు రాంప్రసాద్, రామాంజనే యులు, అంజన్‌రెడ్డి, చంద్రశేఖర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. దాతనవీన్‌కుమార్ దాతృత్వాన్ని ట్రస్ట్ సభ్యులు అభినందిస్తూ ఆయనను సన్మానించారు.

మైనర్ డ్రైవింగ్‌పై తల్లిదండ్రులకు అవగాహన

- పిల్లలకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవు
- డిఎస్‌పి శ్రీనివాస్ హెచ్చరిక

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డిఎస్‌పి శ్రీనివాస్

గుంతకల్లు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మైనర్ డ్రైవింగ్‌పై శనివారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో తల్లిదండ్రులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిఎస్‌పి శ్రీనివాస్ మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు పిల్లలకు వాహనాలు ఇస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మైనర్ డ్రైవింగ్ చట్ట విరుద్ధమే కాకుండా, పిల్లల భవిష్యత్తు, ప్రజల ప్రాణ భద్రత కూడా తీవ్రమైన ముప్పు కలుగజేస్తుందని పేర్కొన్నారు. పిల్లల డ్రైవింగ్ విషయంలో తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మైనర్ డ్రైవింగ్ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా సిబ్బంది గుంతకల్లు సబ్ డివిజన్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహించి 68 మంది మైనర్లను గుర్తించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రజలు స్వచ్ఛందంగా ట్రాఫిక్ నియమాలను పాటించి రోడ్డు భద్రతకు సహకరించాలని డిఎస్‌పి కోరారు. ఈ కార్యక్రమంలో సిఐలు మనోహర్, రామారావు, ఎస్ఐ వెంకటస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

-పూలే సేవలను కొనియాడిన సామాజిక కార్యకర్తలు, ఉద్యోగులు

ఉరవకొండ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

జ్యోతిబా పూలే చిత్రపటానికి పూజలు నిర్వహించి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతిను ఘనంగా నిర్వహించారు. పలువురు ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ సీనియర్ ఎలక్ట్రీషియన్ ఉక్కీసుల గోపాల్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, సమసమాజ నిర్మాణానికి చేసిన కృషి భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. కులపరమైన వివక్షత, అసమానతలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీజీవో సంఘం తాలుకా కార్యదర్శి పి.గురుప్రసాద్, నాయకులు జగన్నాథ్, ఎంపిటీసీ జి.వన్నూరుసాబ్, మాజీ వార్డు సభ్యుడు పి.నిరంజన్‌గౌడ్, సామాజిక కార్యకర్తలు పి.లెనిన్‌బాబు, ఎం.ఓబులేసు, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

జ్యోతి బాపులే ఆశయాలను కొనసాగిద్దాం

కళ్యాణదుర్గం టౌన్ ,ఏప్రిల్ 11, ప్రభాతవార్త

జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టిడీపి నాయకులు

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి మహాత్మా జ్యోతి రావు పూలే అని టిడిపి నాయకులు పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను శనివారం కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రజా వేదికలలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనలతో పూలే చిత్రపటానికి టిడిపి నాయకులు ఘనంగా పూలమాల వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే గారు ముఖ్యంగా అంటరానితనం, కులవ్యవస్థను పూర్తిగా రూపు మాపడం కోసం పనిచేశారని అలాంటి గొప్ప వ్యక్తి ఆశయాలను మనం అందరం కొనసాగించాలని అన్నారు..కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి, బీఎస్ ఎన్ ఎల్ అడ్వైసరి కమిటీ మెంబర్ అమరా రామ్మోహన్ చౌదరి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్, టీడీపీ పార్లమెంట్ కార్యదర్శి షామీర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు మాదినేని మురళి, సింగిల్ విండో చైర్మన్ మల్లిపల్లి నారాయణ, రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి విరుపాక్షి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాసులు రెడ్డి, మాజీ అక్కమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందరాజులు, తలారి సత్తి, క్లస్టర్ ఇంచార్జులు టీకేటీ ఇస్మాయిల్, ఉమేష్, మునీర్, అన్వర్, జిలాన్, పీ వెంకటేషులు, నరసింహ రాజు, మంజు, భార్గవ్, ఇటుకల రామాంజనేయులు, వద్దే నాగరాజు, పాలన్న, దొణతిమ్మ, అనిల్, యర్రగుడి వెంకటేషులు, కే నాగరాజు, సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

సామాజిక విప్లవ యోధుడు పూలే

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్ర నాయక్

నివాళులర్పిస్తున్న ఇఇ చంద్ర నాయక్, సిబ్బంది

హిందూపురం ఏప్రిల్ 11 ప్రభాతవార్త

రెండు శతాబ్దాల క్రితమే భారత దేశంలో అంటరానితనం, సమాజంలో అసమానతలపై పోరాడి సమ సమాజ స్థాపనకు కృషి చేసిన విప్లవ యోధులు మహాత్మ జ్యోతిరావు పూలే అని విద్యుత్ శాఖ హిందూపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రనాయక్ పేర్కొన్నారు. పూలే జయంతి వేడుకలు స్థానిక ఆ శాఖ డివిజన్ కార్యాలయంలో శనివారం ఉదయం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పూజ నిర్వహించి నివాళులర్పించారు. అనంతరం చంద్ర నాయక్ మాట్లాడుతూ మహారాష్ట్రలోని పూణేలో 1827 లో జన్మించిన పూలే సమాజంలో నెలకొన్న దారుణ అవమానాలను పై చలించి పోయారన్నారు. మహిళలపై వివక్షత వద్దని వారిలో అక్షరాస్యత పెంపొందించేందుకు ప్రోత్సహించారు. నేడు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయులని కొనియాడారు. 1888 సంవత్సరంలో పూలే సేవలతో మహాత్మా గా గుర్తింపు పొందారన్నారు. ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే కూడా మహిళలలో నిరక్షరాస్యత, ఇతర అంశాలపై పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఇ లక్ష్మీకాంత్ రెడ్డి ఉద్యోగులు పాల్గొన్నారు.

కల్తీకల్లు విక్రయిస్తే కఠిన చర్యలు

హిందూపురం ఏప్రిల్ 11 ప్రభాతవార్త

రికార్డులు పరిశీలిస్తున్న ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగముద్దయ్య

కల్లు వ్యాపారులు కల్తీ కళ్ళు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగముద్దయ్య హెచ్చరించారు. శనివారం హిందూపురం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నాగమద్దయ్య రికార్డులు పరిశీలించి పెండింగ్ కేసుల గురించి ఆరా తీశారు, మద్యం అక్రమ రవాణా కేసులలో పట్టుబడిన వాహనాలను త్వరగా వేలం వేయాలని, అదేవిధంగా కల్లు దుకాణాలు నుండి శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపాలని సిఐకు సూచించారు. ఒక వ్యక్తిపై రెండు కేసులకు మించి నమోదు అయితే పీడియాట్ తప్పనిసరిగా చేయాలని తెలిపారు. మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ కంటే అధిక ధరకు అమ్మితే చర్యలు తీసుకోవాలని సూచించారు. కర్ణాటక మద్యం రాష్ట్రంలోకి రాకుండా గట్టి చర్యలు చేపట్టాలని హెచ్చరించారు.

సుగ్గమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన, నూతన దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం

డి.హిరేహాళ్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త

అమ్మవారి ఆలయంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

కురుబ కాలనీలో వెలసిన సుగ్గమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన, నూతన దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం మాజీ సర్పంచ్ దంపతులు బీరగొండ

మహిళలు అమ్మవారికి ఊరేగింపుగ తీసుకెళ్ళుతున్న కలిశాలు

లక్ష్మీదేవి, తిప్పేస్వామి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. శనివారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని కురుబ కాలనీలోని సుగ్గిలమ్మ అమ్మ వారి ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. ముందుగ మహిళ భక్తులు కుంభ కలశాల తో పాటు, అమ్మవారి విగ్రహం, గోపుర కలశం, పూజ సామాగ్రితో పుర విధుల్లో ఊరేగింపుగా అమ్మవారి ఆలయం కు తీసుకెళ్లారు. అనంతరం వేద పండితులతో దేవాలయ ప్రాంగణంలో గణపతి పూజ, హోమం జరిపించి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమలో కాలనీకి చెందిన కురుబ సామాజిక వర్గం పెద్దలు, మండల ఉపాధ్యక్షుడు లింగప్ప, అశోక్, దురుగేశ్, హనుమంత, లోకేష్, నందప్ప, పొంపన్న, హనుమంతప్ప, తిమ్మప్ప, వన్నూరస్వామి, ఉపాధ్యాయులు ఇరాళప్ప, వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆవురా ఇగనిట్స్ చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 11 ప్రభాతవార్త

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అవురా ఇగనిట్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేసవి సెలవుల్లో విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలపై మండల వైద్యఅధికారి డాక్టర్ రాజేష్ కుమార్ నేతృత్వంలో బ్రహ్మసముద్రం మండలం పాలవెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరగింది. ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులు బావుల దగ్గరకు,చెరువుల దగ్గరకు ఒంటరిగా వెళ్లకూడదని, వేసవి ఎండలు ఎక్కువగా ఉండటం కారణంగా నీరు ఎక్కువగా తాగాలని,వీలైనంత వరకు బయటకు పోకుండా ఉండేలా చూసుకోవాలి జాగ్రత్తలు తెలపడం జరగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సాయిరాం,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాసులు ,ఉపాధ్యాయులు,వైద్య సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

బెస్త సేవా సంఘం నూతన కమిటీ ఎంపిక!

రాయదుర్గం ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మాట్లాడుతున్న సంఘం అధ్యక్షుడు

శనివారం రాయదుర్గం మండల పరిధిలో ఆవుల దట్ల గ్రామంలో బెస్త రామచంద్ర తోటలో,బెస్త సేవా సంఘం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కేవీ రమణ,ఉపాధ్యక్షులు గంగప్ప,వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్,రాప్తాడు నియోజకవర్గం ఉపాధ్యక్షులు శంకరయ్య, పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కేవీ రమణ మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో బెస్త సేవా సంఘాన్ని ఏర్పాటు చేయాలని,బెస్త వారికి ఎక్కడ ఏ సమస్య వచ్చినా సంఘం స్పందించి ఐకమత్యంగా ఎదుర్కోవాలని,అప్పుడే రాజకీయ పార్టీలు మన జాతిని గుర్తిస్తాయన్నారు.మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపమైన గంగమ్మ జాతర,భీష్మ ఏకాదశి,వ్యాస పూర్ణిమ పండుగలను వాడవాడలా జరపాలని పిలుపునిచ్చారు. ఆ సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గం అధ్యక్షులు నాగరాజు,రాయదుర్గం. ప్రధాన కార్యదర్శి నరేష్ పులచర్ల. కోశాధికారి మహేష్ కొండాపురం,గౌరవాధ్యక్షులు కమలమ్మ,ఆనంద్,వీరితో పాటు మరో ఐదు మంది ఉపాధ్యక్షులు 5 మంది సహాయ కార్యదర్శులు ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం పట్టణం, రాయదుర్గం రూరల్,కనేకల్, గుమ్మగట్ట,డి.హీరేహాల్ మండలాల నుంచి పాల్గొన్నారు.

డబ్బు కోసం మట్టి తింటున్నారు..!

రాయలచెరువులోని సర్వేనం. 728లో కొండను మింగుతున్న అనకొండలు

మొదటిపేజీ తరువాయి... తరలించుకుపోవాలని..తామ పంపిన వాహనాలనే వినియోగించుకోవాలని హకుం జారీ చేసి మరీ మట్టిని తరలిస్తున్నారు. వీరికి అధికారం కొమ్ము కాస్తుండటం, వీరి తప్పులను యంత్రాంగం దాస్తుండటంతో ఈ 'భూ'బకాసురులు ఊళ్లనే మేసేస్తున్నారు.

:తవ్వుకో చెరువంతా..తోలుకో రోజంతా..!

యాడికి మండలం రాయలచెరువు, పిన్నేపల్లి చెరువుల్లో మట్టి అక్రమ తవ్వకాలు, తోలకాలు యథేశ్చగా సాగుతున్నాయి. రైతుల ప్రయోజనం సాకుతో చెరువుల తవ్వకాలు ఇష్టారాజ్యంగా సాగుతున్నాయి. స్థానిక చోటా నాయకుల అండతో మట్టి తోలకాలకుతెగబడుతున్నారు.525 ఎకరాల్లో విస్తరించిన రాయల'చెరువు' మట్టి సారవంతమైనది కావడంతో రైతులు తమ పొలాలకు తరలించు కోవడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. అన్నదాతల అవసరాన్ని తనకు అవకాశంగా మలచుకొని మరొకరికి అవకాశం ఇవ్వకుండా ఓ మాజీ ప్రజాప్రతినిధి తాను మాత్రమే దండుకుంటున్నాడు. అన్నదాతల ప్రయోజనమే పరమావధిగా చెరువులోని ఒండ్రు మట్టి తరలింపును భావిస్తే స్వేచ్ఛగా ఎవరినైనా ఎందుకు తోలుకోనీయడం లేదని సామాన్య రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రతి రోజూ వందలాది టిప్పర్లతో తాము నిర్ణయించిందే ధరగా, తాము పంపినవే వాహనాలుగా ఓ మాఫియాను తలపించే రీతిలో మట్టి దోపిడీకి పాల్పడుతున్నా అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూస్తోంది. రాయలచెరువు ఆయకట్టు సంఘం, ఆ మట్టి మాఫియా ఒకే సామాజిక వర్గం చేతిలో ఉండటంతో ప్రశ్నించే రైతులే కనిపించడం లేదు. 2024 అక్టోబరు నుంచి ఈ మట్టి మాఫియా ఇప్పటికి రూ. 5 కోట్లకు పైగా రైతుల ముక్కు పిండి సంపాదించుకున్నట్లు విమర్శలున్నాయి. మండలంలోని పిన్నేపల్లి చెరువులో ఇటీవల అధికార పార్టీకి చెందిన ఇద్దరు కార్యకర్తలు మట్టి తవ్వకాలు చేపట్టారు. వీరు కూడా ధరలోనూ, వాహనాల విషయంలోనూ రాయలచెరువు మాఫియా మార్గాన్నే అనుసరించి మట్టిని తరలింపును చేపట్టారు. రాయలచెరువు కంటే పిన్నేపల్లి ఆయకట్టు రైతుల్లోనే చైతన్యం ఎక్కువని నిరూపించేలా ఆ మట్టి తరలింపును అక్కడి స్థానికులు అడ్డుకున్నారు. అయితే తన దోపిడీకి అడ్డుకట్ట పడినట్లవుతుందనే ఉద్దేశంతో పిన్నేపల్లిలోని తమ బంధువర్గాన్ని రెచ్చగొట్టి ఆయకట్టు పేరుతో తమ మట్టి తరలింపుకు రాయలచెరువులోని మాజీ ప్రజా ప్రతినిదే చెక్ పెట్టాడని ఆ కార్యకర్తలు బహిరంగంగా చెబుతుండటం గమనార్హం. పిన్నేపల్లి మట్టి తరలింపుకు అడ్డంకి లేకుండా కొందరు రైతుల పాసుపుస్తకాలు, వారి అవసరాన్ని తెలియజేసేలా ఓ వినతి పత్రమిచ్చి అనుమతి తీసుకొని తోలుకోండని ఓ రెవెన్యూ అధికారి సలహా ఇచ్చి వీరికి సాయపడేందుకు ముందుకు రావడం కొసమెరుపు.

:దేవుని మాన్యం..రూపు మాయం

సి.లక్ష్ముంపల్లిలోని సర్వే నం.106లో 23.60 ఎకరాల్లో విస్తరించిన చెన్నమయ్య మాన్యంలో దేవాదాయ, రెవెన్యూ, గనుల శాఖ అనుమతి గాని, పంచాయతీ తీర్మానం గాని లేకుండానే పెద్ద ఎత్తున యంత్రాలు ఉపయోగించి అక్రమార్కులు మట్టిని తరలిస్తున్నారు. ఇక్కడ మట్టిని తరలిస్తే ఆ భూమి సాగుయోగ్యం కాకుండా పోతుందని తెలిసినా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులు ఒకరి మీద ఒకరు నెపం నెట్టుకుంటూ అక్రమార్కులకు పరోక్షంగా సహకారం అందిస్తున్నారు. పెద్ద పెద్ద వాహనాలతో ఇక్కడి మట్టిని తరలించడంతో పెద్ద పెద్ద గోతులు ఏర్పడి ఈ భూమి ఎందుకూ పనికిరాని స్థితికి చేరుకుంది. దుమ్ము ధూలి వెదజల్లుతూ అధిక లోడుతో వెళుతున్న వాహనాల కారణంగా గ్రామంలోని రోడ్లు శిథిలమవుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత 20 రోజులుగా వందలాది టిప్పర్ల మట్టిని తరలించుకు పోయారని, దీంతో ఆ భూమి సహజత్వాన్ని కోల్పోయి, ప్రమాదాలకు నిలయంగా మారిందని స్థానికులు వాపోతున్నారు.

:కొండలు, వంకలు, గుట్టలు గుటుక్కుమనిపిస్తున్నా..!

యాడికి పరిసరాల్లో ఎవరికి ఏ మట్టి అవసరమొచ్చినా వెంటనే గుర్తుకు వచ్చేది భైరవకొండ. ఈ కొండకు పిన్నేపల్లి వైపు నుంచి కోత పెడుతూ వస్తున్నా రెవెన్యూ అధికారుల చర్యలు తూతూ మంత్రమే. రెవెన్యూ అధికారులు చేతులు దులుపుకోవడానికి ఇక్కడ తవ్వకాలు చేపట్టకూడదంటూ నాటిన ఓ నామ ఫలకాన్ని(బోర్డు) నామరూపాలు లేకుండా మాఫియా మాయం చేసింది. ఇక పెద్దపేటలో ఇటీవల వంక పక్కన ఉన్న భూములను దృష్టిలో పెట్టుకోకుండా వంకతో పాటు భూమిని కూడా మాఫియా తవ్వేసి మట్టిని తరలించింది. దీనిపై ఫిర్యాదు చేసినా నేటికీ ప్రయోజనం లేదు. ఇక రాయలచెరువు చెరువు పక్కనే నాణ్యమైన గ్రావెల్ ఉండటంతో ఇతరులెవ్వరికే తరలించే అవకాశం ఇవ్వకుండా 10 ఎకరాల విస్తీర్ణానికి పైగా మట్టిని చెరువు మట్టిని తరలించే మాఫియానే మాయం చేసిందనేది బహిరంగ రహస్యం. ఎస్సీ రైతులు సాగు చేసుకుంటేనేమో అటవీ భూమి అంటూ సంబంధిత అధికారులకు ఫిర్యాదుల మీద ఫిర్యాదులు చేయడం, మట్టి తవ్వకాలకు మాత్రం ఏ అడ్డంకి లేకుండా తోడేయడం వంటి పరిస్థితులను చూస్తే మట్టి మాఫియా చేతిలో అధికారులు ఎలా కీలు బొమ్మలయ్యారో ఇట్టే తెలిసిపోతోంది.

ఉపాధి హామీ చట్టం నిర్వీర్యానికి కుట్ర

మొదటిపేజీ తరువాయి... ఉపాధి హామీ పథకానికి 90 శాతం నిధులను కేంద్రం అందిస్తుండగా నూతన చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 6040 పద్ధతిని పలు రాష్ట్రాలు వ్యతిరేకించాయని ఏపీలో కూడా చంద్రబాబు నాయుడు వ్యతిరేకించాలని హితవు పలికారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారములోకి వచ్చిన తర్వాత వందరోజుల పని దినాలు కూడా కల్పించలేని పరిస్థితి నెలకొందన్నారు. గత ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా కేలం 2 లక్షల 15 వేల కుటుంబాలకు మాత్రమే వంద రోజులు పని దినాలు కల్పించారని అనంతపురం జిల్లాలో 12 వేల కుటుంబాలకు మాత్రమే వంద రోజులు పని దినాలు కల్పించారని పేర్కొన్నారు. ఎన్డీఏలో భాగస్వామిగా టిడిపి ప్రభుత్వం ఉన్నా ప్రయోజనం లేదన్నారు. ఉపాధి కూలీల హక్కులను పరిరక్షించుకోవడానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పాదయాత్రలో సిపిఐ జాతీయ కార్యదర్శి కే.రామకృష్ణ, జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, అక్కినేని వనజ, జాతీయ కార్యదర్శి నిర్మల్,రైతు సంఘం జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య, రాష్ట్ర కార్యవర్గసభ్యులు జాఫర్, వ్యవసాయకార్మికసంఘం రాష్ట్రకార్యదర్శి ఆవుల శేఖర్,బండి వెంకటేశ్వరరావు, సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్,అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శిలు మల్లికార్జున, రాజారెడ్డి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి వలరాజు, నాసర్ జి,ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్,యుగంధర్, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు చంద్రనాయక్,జిల్లా కార్యవర్గ సభ్యులు కాటమయ్య, చలపతి,ముసుగు మధు,కదిరిప్ప,వైయస్సార్సీపి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి చల్లా మహేష్ నాయుడు,వైస్ ఎంపీపీ గజ్జల వెంగళరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్, అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ రాజ్ విభాగం నియోజకవర్గ అధ్యక్షులు బండి వీరనారప్ప,కల్చరల్ విభాగం నియోజకవర్గ అధ్యక్షులు షరాబ్ యోగానందాచారి, మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి,మండల ఉపాధ్యక్షులు బ్యాళ్ల పెదయ్య,పోట్లమర్రి సర్పంచ్ అక్కిం దామోదర్, ముస్టూరు సర్పంచ్ గోపీనాథ్,మాజీ సర్పంచ్ గొల్లపల్లి నరసింహారెడ్డి, నాయకులు ముస్టూరు నరసింహారెడ్డి, మందల నరసింహులు, బోయ సాంబ,ఈడిగ కాశప్ప,సోమశేఖర్, షాషు,తలారి సురేష్,గవ్వల రమేష్,రాగవంపల్లి శివారెడ్డి, అనంతసాగరం నాగరాజు,ఎం.చెర్లోపల్లి ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు లేని వాహనాలు కొనుగోలు చేయొద్దు

హిందూపురం టౌన్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త

స్థానికులతో మాట్లాడుతున్న పోలీసులు

ఎలాంటి రికార్డులు లేని వాహనాలను తక్కువ రేట్ కి వస్తుందని కొనుగోలు చేస్తే ఇబ్బందులు తప్పవని హిందూపురం రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరీం తెలిపారు. శనివారం ఆపరేషన్ వజ్రపహార్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని సిపిఐ కాలనీలో ముగ్గురు సీఐలు, 30మంది పోలీసుసిబ్బంది కలిసి ఆ ప్రాంతంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డులు లేని 35 ద్విచక్ర వాహనాలను స్వాధీనంచేసుకున్నారు. స్వాధీనంచేసుకున్న ద్విచక్ర వాహనాల ను రెండవ పట్టణ పోలీస్ స్టేషన్కు తరలించారు. అనుమానితుల నివాసాలను తనిఖీ చేసి స్థానికులకు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించాలని, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ జరుగుతున్నందున క్రికెట్ బెట్టింగ్ దూరంగా ఉండాలని యువత భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రజలు గొడవలకు దూరంగా ఉంటూ శాంతియుత వాతావరణం లో మెలగాలని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండో పట్టణ సీఐ కరీం, ఒకటో పట్టణ సిఐ రాజగోపాల్ నాయుడు, ఎస్సై శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఏనాడూ బెస్తల సమస్యలు పట్టించుకోని వ్యక్తి కమిటీలు వేయడమేంటి..?

-కొత్త కమిటీను తిరస్కరిస్తున్నామన్న నియోజకవర్గ బెస్త గంగపుత్ర సేవా సంఘం

ఉరవకొండ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

విలేఖరులతో మాట్లాడుతున్న గంగపుత్ర బెస్త సేవా సంఘం ప్రతినిధులు

బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఉన్నంతకాలం కె.వి. రమణ ఏనాడూ బెస్త కులస్థులు, నిరుద్యోగుల సమస్యలను పట్టించు కోలేదని ఇప్పుడు ఆయన తన ఉనికిని కాపాడుకోవడానికి కమిటీలు వేస్తే తాము ఒప్పుకునే ప్రసక్తే లేదని ఉరవకొండ నియోజకవర్గ బెస్త గంగపుత్ర సేవా సంఘం నాయకులు బెస్త హరి, ప్రవీణ్, అశోక్, వీర, అనీల్ తదితరులు ఆ గ్రహం వ్యక్తం చేసింది. శనివారం సంఘం నాయకులు విలేఖరులతో మాట్లాడుతూ సంఘం జిల్లా అధ్యక్ష పదవితో పబ్బం గడుపుకోవడానికి యత్నించారని ఆయన బెస్త కులానికి ఎలాంటి న్యాయం చేయలేదన్నారు. తన పదవీ కాలం పూర్తి అయినా జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతూ తనకు ఇష్టం వచ్చినట్లు తనకు అనుకూలంగా ఉన్న కొందరికి వాట్సాప్‌లో మెసేజ్‌లు పెట్టి రప్పించుకొని గవిమఠంలో సమావేశం పెట్టి నియోజకవర్గ కమిటీను ప్రకటించారని ఆ కమిటీను ఒప్పుకోమన్నారు. జిల్లా అధ్యక్ష పదవీ కాలం పూర్తి అయింది కనుక ఆయనకు నియోజకవర్గ కమిటీలు వేసే అధికారం లేదని కనుక ఇటీవల ప్రకటించిన నియోజకవర్గ కమిటీను తిరస్కరిస్తున్నామన్నారు. నూతన జిల్లా అధ్యక్షుడి ఎన్నికకు సమావేశం ఏర్పాటు చేసి నియోజకవర్గ కమిటీను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రిస్వామి, పురుషోత్తం, రామాంజి, బాలు, నాగరాజు, వన్నూరుస్వామి, రవి, నాగరాజు, కాలమయ్య, గజ్జల నాగరాజు, వెంకటేశు, రాము, ఎర్రిస్వామి, సిరిపి రమేష్, శ్రీరాములు, వన్నూరుస్వామి, రామాంజి, గురుమూర్తి, శ్రీరాములు, నాగన్న, కొరకోల్ జగదీష్, నరసింహులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నమో ఆంజనేయ పాహిమాం పాహిమాం

డి.హిరేహాళ్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త

జై భజరంగబలి నమో ఆంజనేయ పాహిమాం పాహిమాం, జై రామదూత అంజనీపుత్ర వీరాంజనేయ మము కాపాడుము అంటూ భక్తుల నోట ఆంజనేయ స్వామి నామస్మరణం మారు మోగింది. శనివారం డి.హిరేహాళ్ మండలం మురడి గ్రామంలో భక్తులు మూలవిరాట్ ఆంజనేయస్వామి దర్శనార్థమై తరలివచ్చి స్వామివారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు రామాంజనేయులు, పవన్ కుమార్ ల ఆధ్వర్యంలో మూలవిరాట్ ఆంజనేయస్వామి విగ్రహమును వేకువ జామునే శుభ్రపరచి ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు ముందుగా స్వామివారి కి సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించి పంచామృతాభిషేకం, ఆకు పూజ, బంగారు కలశాలంకరణ, విశేషపుష్పాలంకరణ, స్వామివారికి మహా నివేదన, తదితర ఆర్జిత సేవలు పూజలతో పాటుకుంకుమార్చన లాంటి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం గావించారు. ఆంజనేయస్వామి ని దర్శించుకునేందుకు ఉమ్మడి అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలతో పాటు మండలంకు సరిహద్దున ఉన్న పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలోని బళ్లారి, చిత్రదుర్గ, కొప్పళ తదితర జిల్లాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించి మొక్కుబడులు తీర్చుకొని స్వామివారి సేవలో తరించారు. స్వామి వారి దర్శనార్థమై వచ్చిసిన భక్తులకు ఆలయ ఈవో నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ మాజీ ధర్మకర్త వెంకటరెడ్డి, ఎంపీటీసీ గంగాధర, స్వామి వారి భక్తమండలి సభ్యులు సౌకర్యాలు కల్పించారు.

పోలీసుల ఆధ్వర్యంలో వజ్రప్రహర్ కాటన్ సెర్చ్

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



కాటన్ సెర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ఆపరేషన్ వజ్ర ప్రహర్‌లో భాగంగా కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ నందు శనివారం పోలీసులు కార్డెన్ సెర్చ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా పాత నేరస్తులు, అక్రమంగా మత్తు పదార్థాలు అమ్మే అనుమానస్పదంగా ఉండే వ్యక్తుల నివాస ప్రదేశాలను తనిఖీలు చేపట్టారు. కాలనీవాసులకు మత్తు పదార్థాలకు అలవాటు పడడం వల్ల కలిగే దుష్ప్రభావాలు మరియు నష్టాలు గురించి అవగాహన కల్పించారు. అలాగే పట్టణంలో గల శ్రీ చైతన్య స్కూల్ లో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మైనర్లు వాహనాలు నడపడం, మొబైల్ డ్రైవింగ్ వలన జరిగే అనర్థాల గూర్చి వివరించారు. తనిఖీల్లో భాగంగా సరైన రికార్డులు లేని 30 ద్విచక్ర వాహనలు , మూడు ట్రాక్టర్లు అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ హరినాథ్, రూరల్ సర్కిల్ సిఐ నీలకంఠ,కుందుర్పి, కంబదూరు ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

03ATP11_03ATP11.qxd 11-04-2026 PM 10:58 Page 1

బార్ అసోసియేషన్ ఎన్నికలలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన వి.ఆదిశేషారెడ్డికి సన్మానం

- పిటీసి స్టేడియం వాకర్స్ అసోసియేషన్

ప్రధాన కార్యదర్శి ఆదిశేషారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త బ్యూరో

పిటీసి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం నిన్నటి రోజు అనంతపురం బార్ అసోసియేషన్ ఎలక్షన్స్‌లో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన వి.ఆదిశేషారెడ్డి, న్యాయవాదిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పిటీసి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఇంజనీర్ సుధాకర్‌బాబు, ఇఇ, ఆర్‌టిడి, ఎపిఎస్‌పిడిసిఎల్ మాట్లాడుతూ.. మిత్రుడు, వాకర్ సభ్యుడు ఆదిశేషారెడ్డి ప్రతినిత్యం ఉదయం వాకర్స్‌తో వాక్ చేస్తూ అందరితో నవ్వుతూ గ్రౌండ్ సమస్యలు, మిత్రులు సమస్యలు, తెలుసుకొని అందరికి అందుబాటులో వుంటూ సమస్యలు పరిష్కారానికి సంహరించేవాడు అని కొనియాడారు. ఆదిశేషారెడ్డి మాట్లాడుతూ.. వాకర్స్ సభ్యులకు కాని మరి ఎవరికైనా లీగల్‌గా సమస్యలు వున్నచో సమస్య పరిష్కారానికి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా నా వంతు సహకారము చేయుదును అని చెప్పునరు అలాగే పిటీసి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి మాట్లాడుతూ.. మన మిత్రుడు, వాకర్, న్యాయవాది ఆదిశేషారెడ్డి మనకు ఎల్లవేళలా అందుబాటులో ఉందునని కొనియాడారు. ఈ కార్యక్రమంకు వాకర్స్ సభ్యులు, బార్ అసోసియేషన్ న్యాయవాదులు గోవిందరాజులు, జయరామిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, అసోసియేషన్ ప్రెసిడెంట్, ఇంజనీర్ సుధాకర్ బాబు, కార్యదర్శి, చంద్రమోహన్‌రెడ్డి, ట్రెజురర్, రాజు, సిపియమ్ పార్టీ అనంతపురం జిల్లా కార్యదర్శి రామిరెడ్డి, కోర్ట్ స్టాఫ్ రామచంద్రారెడ్డి, బాషా, ప్రముఖ బిల్డర్, నిట్‌కాన్ చంద్రశేఖర్, యోగ గురువు మురళి పాల్గొన్నారు.

స్త్రీ విద్యాభ్యాసానికి పాఠశాలలను నెలకొల్పిన మహోన్నతుడు పూలే

పామిడి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

స్త్రీలకు విద్యనందిం చాలన్న లక్ష్యంతో పాఠశా లలను నెలకొల్పిన మహోన్నతుడు మహాత్మా జ్యోతీరావు పూలే టిడిపి, ఎమ్మార్పీఎస్, ఐఎంఎస్, ఎస్సీ, ఎస్టీ, బిసి సంఘాల నాయకులు కొనియాడారు. మహాత్మాజ్యోతీరావు పూలే జయంతిని పురస్కరించు కుని శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద నున్న ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆదునిక భారత సామాజిక విప్లవ పితామహులు, సంఘ సంస్కర్త, మహిళల హక్కులు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరు సల్పిన మహానుభావుడు పూలే అన్నారు. రిజర్వేషన్లు లేకుంటే బహుజనుల అభివృద్ధి శూన్యమని బావించిన పూలే ఛత్రపతి సాహూమహరాజ్ ఆస్థానంలో 50 శాతం రిజర్వేషన్లను తీసుకురావటానికి కృషి చేశాడని తెలిపారు. అణగారిన వర్గాలకు విద్య నందించాలన్న ఉద్దేశ్యంతో ముందుగా తన బార్య సావిత్రిబాయికి విద్య నందించి ఆమె ద్వార అందరికీ అక్షరాలు దిద్దించిన పూలే ఆశయాలకు అను గుణంగా ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ జింకల సంజీవకుమార్, పట్టణ కన్వీనర్ బొమ్మా మోహన్, నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌస్‌ఫీర, నాయకులు రాజేష్‌నాయక్, ఓబుళాపురం వెంకటేష్, పి.కొండాపురం మండ్ల రాజు, హమాలీ గోపాల్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహిత మండ్ల బెంజిమెన్, ఐఎంఎస్ వ్యవస్థాపకులు మంక రాజుకాల్వ వెంకటేష్, జనసేనపార్టీ నాయకులు నక్కల రామాంజనేయులు, బిసి సంక్షేమ సంఘం అద్యక్షులు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

జిల్లా గ్రంధాలయ సంస్థలో

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ముఖ్యఅతిథిగా మడకశిర ఎమ్మెల్యే రాజు, చైర్మన్ వడ్డే వెంకట్, కార్యదర్శి కమ్మన్న ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు చైర్మన్ వడ్డే వెంకట్ మాట్లాడుతూ.. జ్యోతిబా పూలే అని కూడా పిలువబడే జ్యోతిరావు పూలే ఒక భారతీయ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త, మహారాష్ట్రకు చెందిన రచయిత, ఆయన కృషి అనేక రంగాలకు విస్తరించింది. వాటిలో అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, మహిళలు, అణగారిన కుల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాయల్ మురళి, తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కూచి హరిప్రసాద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి, అసిస్టెంట్ గ్రంథాలయ అధికారి డి.గోవిందు, ఉజ్జనేశ్వరి, ఇందిరమ్మ, సరస్వతమ్మ, నాగభూషణ, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

ఆసుపత్రి నుండి డీఈఓ డిశ్చార్జ్

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబుకు నాలుగు రోజుల క్రితం గుండెపోటు రావడంతో గురువారం రాత్రి ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో స్టెంట్ వేయడం జరిగింది. ఆ తర్వాత రాంనగర్‌లో ఉన్న శ్రీ స్వరా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. రెండ రోజులు డాక్టర్ల పర్యవేక్షణలో ఉండాలని డాక్టర్లు చెప్పారు. శుక్రవారం వార్డుకు తరలించారు. శనివారం సాయంత్రం డిశ్చార్జ్ చేశారు. తర్వాత తన సోదరుడు కారులో స్వగ్రామం కడపకు బయలుదేరి వెళ్లారు. పది రోజుల తర్వాత చెకప్‌కు రావాలని డాక్టర్లు చెప్పారు. పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, టీచర్లు, ఉద్యోగులు డీఈఓను పరామర్శించారు. మరో బాధాకరమైన విషయం ఏమిటంటే డీఈఓ భార్య కూడా గత కొన్ని నెలలుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఇటీవల మోకాలు ఆపరేషన్ కూడా జరిగింది. అందువల్లనే ఆయన భార్య ఆసుపత్రికి రాలేదని, ఆయన కుమారుడు, సోదరుడు మాత్రమే వచ్చారు. డీఈఓతో పాటు తన భార్య కూడా త్వరగా కోలుకోవాలని విద్యాశాఖ అధికారులు ,ఉద్యోగులు ,టీచర్లు, పాత్రికేయులకు, ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్లు ఆకాంక్షించారు. డీఈఓ తిరిగి విధులకు హాజరయ్యేంతవరకు ఇంచార్జ్ అనంతపురం డిప్యూటీ డీఈఓ గా పనిచేస్తున్న విడపనకల్లు ఎంఈఓ 1 శ్రీనివాసరావు ఇంచార్జి డీఈఓగా కొనసాగనున్నారు.

డిశ్చార్జ్ అవుతున్న డిఈఓ ప్రసాద్ బాబు

పంచాయతీ రాజ్, రెవెన్యూ సమస్యలపై వేగంగా స్పందన ఉండాలి

- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే పరిటాల సునీత
- క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం

రాప్తాడు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

పంచాయతీ రాజ్, రెవెన్యూ విభాగాల్లో ఇటీవల ఎక్కువగా ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని.. వీటి విషయంపై అధికారులు దృష్టి సారించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలపై వినతులు అందజేశారు. ఇందులో ప్రధానంగా పంచాయతీరాజ్ విభాగంలో ఎక్కువగా 21, రెవెన్యూ విభాగంలో 17 అర్జీలు వచ్చాయి. ఇరిగేషన్ కి సంబంధించి 5, ఆర్.అండ్.బి విభాగానికి సంబంధించి 3 ఫిర్యాదులు వచ్చాయి. ప్రతి ఒక్కరితో ఎమ్మెల్యే సునీత ఓపిగ్గా మాట్లాడి సమస్యలు విన్నారు. కొన్ని సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపించాలని అధికారులను ఆదేశించారు. మిగిలిన వాటిని నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలన్నారు. పారదర్శకత, ప్రజలతో అనుసంధానం, మరియు అభివృద్ధి లక్ష్యాయాల సాధనలో ఒక ముఖ్యమైన అడుగు అని ఎమ్మెల్యే సునీత అన్నారు.

పూలే ఆశయాలకనుగుణంగా పాలన సాగుతోంది

నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలకనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో పాలన సాగుతోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు కూడా చదువుకోవాలని తొలిసారి ఉద్యమించింది. పూలే అని గుర్తు చేశారు. మహిళలు చదువుకుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని భావించి.. తన సతీమణి సావిత్రి బాయి పూలేను చదవించారన్నారు. అలాంటి మహనీయుని స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి నుంచి మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారన్నారు.

సమసమాజ దార్శనికుడు పూలే

జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

భారతదేశ సమసమాజ దార్శనికుడు జ్యోతిరావు పూలే అని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ కొనియాడారు. మహాత్మాజ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్ణ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన సామాజిక విప్లవ కారుడు జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. మహిళలకు విద్య అందించాలన్న దృఢ సంకల్పంతో పని చేసిన మహోన్నతమైన వ్యక్తి అన్నారు. జ్యోతిరావు పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనము ఆయనకు అందించే నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యాలయ ఏఓలు మల్లికార్జున, విజయభాస్కర్‌రెడ్డి, నందకిషోర్, లెక్కల శ్రీనివాసులుతోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రౌడీ షీటర్లకు, అనుమానితులకు కౌన్సిలింగ్

శాంతి భద్రతలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 11, ప్రభాతవార్త

జిల్లాలో 19 మంది రౌడీ షీటర్లకు, 324 మంది అనుమానితులకు పోలీసులు శనివారం తమదైన శైలిలో పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా "ఆపరేషన్ వజ్ర ప్రహార్" నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 275 ఇళ్లు చెక్ చేశారు. రికార్డులు సరిగా లేని 40 వాహనాలు సీజ్ చేశారు. 13 మంది పాత కేసుల్లోని నిందితులను చెక్ చేశారు. నగరంలోని బుడ్డప్పనగర్, ఆదర్శనగర్ , రామచంద్రనగ, ఆర్టీసీ బస్టాండు, సిబిఎన్ కొట్టాల, కళ్యాణదుర్గం, పుట్లూరు, ఉరవకొండ, తాడిపత్రి రూరల్ పరిధిలోని పలు ప్రాంతాలలో పోలీసులు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్‌లు నిర్వహించారు. తెల్లవారు జామున 5 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు డ్రగ్స్ నివారణే లక్ష్యంగా పోలీసుల విస్తృత సోదాలు నిర్వహించారు. డీఎస్పీలు, సీఐల ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ టీమ్‌ల పాల్గొని గంజాయి, నాటు సారా ఇతర మత్తు పదార్థాల సరఫరా నిల్వ, నియంత్రణలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అనుమానాస్పద ప్రాంతాలు, సమస్యాత్మక కాలనీలు, తదితర ప్రాంతాల్లో సంబంధిత పోలీసుల సోదాలు చేసారు. ప్రజలకు డ్రగ్స్ వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన దుష్పరిణామాలపై అవగాహన యువత భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావంపై హెచ్చరించారు. అనుమానాస్పద సమాచారం ఉంటే ఏపీ ఈగిల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు సమాచారం ఇవ్వాలన్నారు.

కష్టపడి కాదు ఇష్టపడి చదవండి

- ఎరా విద్యా సంస్థల అధినేత చిరంజీవిరెడ్డి

ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందిస్తున్న చిరంజీవి రెడ్డి

అనంతపురం సిటీ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని ఎరా ఇంటర్నేషనల్ స్కూల్ అధినేత కనంపల్లి చిరంజీవిరెడ్డిసూచించారు. ఎరా ఇంటర్నేషనల్ పాఠశాల గ్రాడ్యుయేషన్‌డేని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి విద్యా సంస్థల అధినేత చిరంజీవిరెడ్డి, సుశీలరెడ్డి, పాఠశాల చైర్మన్ అరుణ్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రత్యూష గాయత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి చిరంజీవిరెడ్డి ప్రసంగిస్తూ తల్లిదండ్రుల కలలను సహకారం చేసే దిశగా ఉన్నతస్థాయికి చేరాలని ఆకాంక్షించారు. దేశాభివృద్ధిని విద్యార్థుల భుజస్కందాలపై ఉందన్నారు. ఈ సందర్భంగ ఆనిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెడల్స్‌ను ప్రధానం చేశారు.

ప్రతి ఒక్క కార్యకర్త మా కుటుంబమే

- ప్రతి ఒక్కరిని కాపాడుకునే బాధ్యత మాది.
- సోషల్ మీడియా మరియు ఐటి విభాగం సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజనాథ్

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సాకే శైలజనాథ్

శింగనమల ఏప్రిల్ 11 ప్రభాతవార్త

నియోజకవర్గం సోషల్ మీడియా మరియు ఐటి విభాగం సమావేశం అనంతపురంలోని ఎవిపిఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ సమన్వయకర్త మాజీ మంత్రి డా. సాకే శైలజనాథ్ , నియోజకవర్గ యువ నాయకులు డా సాకే రుత్విక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి సోషల్ మీడియాలో తి! టెక్నాలజీని ఎలా ఉపయోగించాలో స్లైడ్స్ వేసి వివరించారు. అలాగే సోషల్ మీడియాలో ఎలాంటి కంటెంట్స్ ఉపయోగించాలి మన నియోజకవర్గ పరిస్థితులను ఎలా ఎలివేట్ చేయాలి అనే విషయాలను టెక్నికల్ టీం మెంబెర్ అంజి రెడ్డి స్క్రీన్ మీద స్లైడ్స్ వేసి వివరించారు. నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ సాకే రుత్విక్ మాట్లాడుతూ అన్యాయాలను అక్రమాలను ఎదిరించడానికి మనకు న్యూస్ చానల్స్ లేదా పత్రికలు అనుకూలంగా లేకపోయినా మనం సోషల్ మీడియా ద్వారానే ప్రజలలోకి తీసుకెళ్లగలమనే విషయాన్ని గుర్తు చేశారు. ఒక రైతు పండించిన పంటలు నష్టపోయిన వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే ఒక గొప్ప ఆయుధం సోషల్ మీడియా. చిన్నపిల్లలు , మహిళల మీద జరుగుతున్న గాయిత్యాలను న్యాయవ్యవస్థల విస్మరించిన వారికి న్యాయం జరిగేలా ప్రజలందరూ మద్దతును సమకూరుస్తుంది. నియోజకవర్గ పరిస్థితులను వాటి సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయడానికి ఎంతో అవకాశం ఉన్నది అని అన్నారు. మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త నా కుటుంబ సభ్యులతో సమానమని ప్రతి ఒక్కరిని కాపాడుకునే బాధ్యత మాది అని ఎవ్వరూ కూడా అధైర్య పడకుండా జగనన్న కోసం పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభూత కల్పిత పాలనను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజలలో వాటిని విస్తృతంగా చర్చించే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు. ప్రజలను మోసం చేస్తూ ఇచ్చిన హామీలను కూడా అమలు చేయలేక, అన్ని రంగాలను నిర్వీర్యం చేస్తూ పాలన సాగిస్తున్న ఈ ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. ప్రతి కార్యకర్త జగనన్న కోసం, జగనన్న ప్రభుత్వం తీసుకురావడం కోసం సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ప్రతాపరెడ్డి, సోషల్ మీడియా స్టేట్ జనరల్ సెక్రెటరీ బాబా సలాం, సోషల్ మీడియా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు నరేంద్ర నాథ్ రెడ్డి, సోషల్ మీడియా కాన్స్టెన్సీ అధ్యక్షులు నీలం భాస్కర్ , ఐ టి వి స్టేట్ జాయింట్ సెక్రెటరీ సుబ్బు రాయల్, ఐ టి వి జోనల్ ఇంచార్జ్ మంజునాథ్, ఐటీ వింగ్ కాన్స్టెన్సీ ప్రెసిడెంట్ అశోక్ కుమార్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు బుక్కరాయసముద్రం శ్రీకాంత్ రెడ్డి, పుట్లూరు మహేశ్వర్ రెడ్డి, సోషల్ మీడియా విభాగం మండల కన్వీనర్లు, గార్లదిన్నె త్రిలోక్ నాథ్ రెడ్డి, పుట్లూరు హరికృష్ణ, పవన్ సాయి, నారాయణరెడ్డి, ముకుందాపురం గంగాధర్, జెల్లీ గోపి యాదవ్, అనిల్ కుమార్ రెడ్డి, ధనుంజయ, నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిరావు పూలేకి ఘన నివాళి

మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎం ఎస్ ఎస్ ఎస్ నాయకులు

అనంతపురం రూరల్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్‌లో గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి మాదిగ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సాకే రామతీర్థ జిల్లా అధ్యక్షులు మన్నల సుబ్రహ్మణ్యం ఉపాధ్యక్షులు ఎక్కలూరి నాగరాజు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మొదటి రిజర్వేషన్లు విప్లవకారుడు అయిన పూలే ఆశయాలను కొనసాగించి రిజర్వేషన్ వర్గాల్లో నూతన చైతన్యం తీసుకొని రావడానికి మా శక్తి వంచన మేరకు కృషి చేస్తామన్నారు ఆయన ఆలోచనా విధా నాలను అమలు పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సాకే రామతీర్థ, జిల్లా అధ్యక్షులు మన్నల సుబ్రహ్మణ్యం, ఎక్కలూరి నాగరాజు, కోటంగ మల్లేష్, ధనుంజయ,రాణాప్రతాప్,గూడూరు చంటి ప్రసాద్,నరేష్, మధు పాల్గొన్నారు.

ఉగాది పురస్కార్ అవార్డు గ్రహీతను సన్మానించిన మాలమహానాడు నాయకులు

సోము కుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

ఉగాది పురస్కార్ అవార్డు గ్రహీత ఉరుముల సోము కుమార్ ని ఏపీ మాల సంక్షేమ ఐక్యవేదిక మరియు ఏపీ మాల మహానాడు నాయకులు సంయుక్తంగా సన్మానించారు. సంక్షేమ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోట్ల గంగాధర్ మాట్లాడుతూ అన్ని మాల సంఘాలకు సంబంధించినవారికిఅవసరమైనటువంటి సంక్షేమ కార్యక్రమాలు కష్ట నష్టాలలో తోడునీడిగా ఉంటామని హామీ ఇచ్చారు. సుగమంచి శ్రీనివాసులు మాట్లాడుతూ అనంతపురం మరియు సత్యసాయి జిల్లాలో గల ఉరుముల కళాకారులకు సంబంధించి పెన్షన్ మంజు రు, అదే విదంగా ప్రతి ఒక్కరికి మూడు సెంట్లు ఇంటి స్థలము, ఉరుముల కళాకారులకు శిక్షణ కేంద్రము ఏర్పాటు విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవి వారికి వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోట్ల గంగాధర్,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎస్కే ఓబులేసు, ఏపీ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సుగుమంచి శ్రీనివాసులు, మాల మహానాడు నాయకులు చియ్యేడు రాము, సాకే శ్రీదేవి, ఉరుములసుమలత, డాక్టర్ గద్దం ముత్యాలప్ప, దార్లపురుషోత్తము,ఓబులేసు,వల్లూరుబాబు,నలవాదిజయరాం,కర్నాటి విజయకుమార్, పులి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కృష్ణ కళామందిరంలో నృత్య కార్యక్రమం

అనంతపురం వైద్యం ఏప్రిల్ 11 ప్రభాతవార్త

శ్రీ నృత్య కళానిలయం విద్యార్థిని నాగ సాయి హిమజా ఆధ్వర్యంలో నేడు సంధ్య పరంపర పేరుతో స్థానిక కృష్ణ కళామందిరంలో నృత్య కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పి వి కె కె కళాశాల చైర్మన్ వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి శ్రీ నృత్య కళా నిలయం వ్యవస్థాపకులు సంధ్యా మూర్తి లు హాజరుకానున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య కళాకారులు సంగీత అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆమె కోరారు

రైతు రుణాలన్నింటిని మాఫీ చేయాలి

- పండించిన పంటలకు స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలి
- జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి చిన్నప్ప యాదవ్

జెండాను ఆవిష్కరిస్తున్న రైతు సంఘం నేతలు

శింగనమల ఏప్రిల్ 11 ప్రభాతవార్త

అఖిల భారత కిసాన్ సభ 90 వసంతాల పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం వద్ద నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్ అధ్యక్షతన ఏఐకెఎస్ జెండాను రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి చిన్నప్ప యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1936 ఏప్రిల్ 11న ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో అఖిల భారత కిసాన్ సభ స్థాపించినారుఅని ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు స్వామి సహజ నంద సరస్వతి తొలి అధ్యక్షుడిగా రైతు బాంధవుడు ప్రొఫెసర్ ఎన్జీరంగాని ప్రధాన కార్యదర్శిగా ఆనాడు ఎన్నుకోవడం జరిగిందన్నారు. 55 ఏళ్లు నిండిన రైతులకు. కౌలు రైతులకు 10,000 పెన్షన్స్ సౌకర్యం కల్పించాలి,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి బడ్జెట్లో 30 నిధులు కేటాయించాలని రైతులకు కౌలు రైతులకు వడ్డీ లేని రుణాలు అందించాలి పేద మధ్యతరగతి రైతులకు వ్యవసాయంత్రం పరికరాలను 90 సబ్సిడీపై అందించాలి రైతులకు ఐదు లక్షల వరకు బీమా సౌకర్యం కల్పించి ప్రీమియంప్రభుత్వమేచెల్లించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి చేనేత మధు,రైతు సంఘం సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, నారప్ప, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మునుస్వామి ,రూప్లె నాయక్, జయరాం నాయక్, దస్తగిరి, భాష, వెంకటేశు, అనుమప్ప, లక్ష్మయ్య, నారాయణ, ముత్యాలు, పాల్గొన్నారు.

టిడీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

గార్లదిన్నె, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

గార్లదిన్నె మండలం కల్లూరు ఆర్ఎస్ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త బోయ వెంకటేష్ అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిన వెంటనే, ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ మరియు శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి స్పందించారు.మృతుడి కుటుంబానికి పరామర్శలు తెలియజేస్తూ రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, బాబయ్య, డీలర్ శేఖర్, బోయ రామాంజి, చాకలి రుద్ర, బోయ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహానికి నివాళులు

జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

శింగనమల ఏప్రిల్ 11 ప్రభాత వార్త

జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పించిన పూలమాలవేసి నివాళులర్పించి నపిపి నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం.ఆదినారాయణ. అనంతరం డిపిఆర్సి మీటింగ్ హాల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా సమాజంలో బీసీలు విద్యా వ్యాపార పరంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమంలో పలుకులాల కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

మాల మహానాడు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలేకి ఘననివాళి

అనంతపురం రూరల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ లో గల మహాత్మ జ్యోతిరావు పూలే 200 జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.జిల్లా అధ్యక్షులు సుగమంచి శ్రీనివాసులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన హక్కులు మహిళా సాధికారికత విద్యా మరియు బాలికలఅభ్యున్నత కోసం ఎంతో తోడ్పాటు అందించారని కొనియాడారు.ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎస్కే ఓబులేష్,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సుగమంచి శ్రీనివాసులు,మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి చియ్యేడు రాము,మాల మహానాడు మహిళా అధ్యక్షురాలు ఉరుముల సుమలత, మాల నగర కార్యదర్శి సలవాది జయరాం,సనప ఉరుముల కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

వైసీపీ నాయకులపై విరుచుకుపడ్డ వడ్డే సిమెంట్ పోలన్న

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

రాయలసీమ హక్కుల పేరుతో వైసీపీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలుగుదేశం నాయకుడు వడ్డే సిమెంట్ పోలన్న విమర్శించారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై అసత్య ఆరోపణలు చేయడం మాను కుని వాస్తవాలను ప్రజలకు చెప్పాలని ఆయన సూచించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిలిపివేశా రన్న ఆరోపణలు పూర్తిగా నిరాధార మని పేర్కొంటూ, ప్రాజెక్టు పనులు సర్వేగంగా హంద్రీనీవా గత సంవత్సరం 9 నెలల్లోనే 3 వేల కోట్లు ఖర్చు చేశారన్నారు. అంశాల ఆధారంగా సమీక్షించబడుతున్నాయని తెలిపారు. గత వైసీపీ ఐదేళ్లలో హంద్రీనీవా ఒక తట్ట మట్టి కూడా ఎత్తలేని పరిస్థితి విమర్శించారు. ఈ ఉమ్మడి జిల్లాలో సభలు నరం లేని నాలిక ఏది మాట్లాడితే అది మీరు మాట్లాడడం సరికాదన్నారు. రాయల సీమ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, అనవసర రాజకీయ విమర్శలు మానుకోవాలని వడ్డే సిమెంట్ పోలన్న హెచ్చరించారు.

CHANGE OF NAME

I, **ALAM SIVA KIUMAR (Old Name)** S/o ALAM VENKATA NAIDU residing at H.No.6-3-75,Ram Nagar, Ananthapuramu Town & District, 515004 A.P. Changing my Name from **ALAM SIVA KIUMAR** (Old Name) to **ALAM SIVA KUMAR** (New Name). Hence forth, Iam being Called as **ALAM SIVA KUMAR** for all transactions

04ATP13_04ATP13.qxd 11-04-2026 PM 11:09 Page 1

ఎన్టీఆర్ వైద్య సేవలకు అంతరాయం ఉండదు.. ఎమ్మెల్యే పరిటాల సునీత

- 23మందికి రూ.11.40లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ
- సీఎం చంద్రబాబు జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత , సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

రాప్తాడు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎన్టీఆర్ వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం లేదని ప్రజలు ఆందోళన చెందవద్దని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. శనివారం తన క్యాంప్ కార్యాలయంలో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. నియోజకవర్గంలోని 23మందికి రూ.11.40లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆయా మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. లబ్ధిదారులు ముఖ్యమంత్రితో పాటు ఎమ్మెల్యే సునీతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆత్మకూరు మండలం ముట్టాల గ్రామానికి చెందిన లక్ష్మీదేవి కుటుంబంలో ఒక వ్యక్తి మరణించగా కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి 1.50 లక్షలు అందజేశారు. కుటుంబానికి పార్టీతో పాటు తాము అండగా ఉంటామని ఎమ్మెల్యే సునీత భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో గతం కంటే మెరుగ్గా ఎన్టీఆర్ వైద్య సేవలు అందిచాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అడిగిన వెంటనే ఈ సాయం అందిస్తున్నారన్నారు. ఇప్పటి వరకు రాప్తాడు నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా సీఎంఆర్ఎఫ్ సాయం అందించామన్నారు.

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లండి :

గత 22నెలలుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఈనెల 20న జరగనున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 76వ జన్మదినోత్సవ వేడుకల్ని నిర్వహించే అంశంపై చర్చించారు. కార్యకర్త దగ్గర నుంచి మండల స్థాయి వరకు ప్రతి ఒక్కరూ వేడుకల్లో పాల్గొనాలన్నారు. గ్రామాల్లో, మండలాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి చర్చించాలన్నారు. ఏవైనా వెంటనే చేయాల్సిన పనులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

మహాత్మాజ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శనం

- ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మహాత్మాజ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శమని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని 200 మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. మహాత్మాజ్యోతిరావు పూలే నిలువెత్తు ఆదర్శం నిలువెత్తు స్ఫూర్తి, నిలువెత్తు సంకల్పమని, దేశ చరిత్రను గమనిస్తే గణతంత్ర రాజ్యాంగంగా వెలుగొందిన తర్వాత నేటికీ, నాటికి కలిసి మెలిసి జీవిస్తున్నామంటే అణగారిన వర్గాల హక్కులు కాపాడినటువంటి రాజ్యాంగాన్ని రక్షించిన డా.బిఆర్.అంబేద్కర్ చిరస్మరణీయుడని, అంతేస్థాయిలో వెనుకబడిన వర్గాలకు జ్యోతిరావు పూలేఆయన సతీమణి సావిత్రిభాయి పూలే అన్నారు. వెనుకబడిన వర్గాలు కొంత వరకు ముందుకు రాగలుగుతున్నామంటే అది వారు చూపించిన బాట, వారు చూపించిన స్ఫూర్తి, వారి ఆశయ సాధనకు కట్టుబడి ముందుకు పోతున్నామన్నారు. వెనుకబడిన వర్గాల వారికి రాజ్యాధికారం మొదటి రోజు నుంచి కూడా మొదలు పెట్టింది స్వర్గీయ నందమూరి తారక రామారావు అయితే ఆయన భాటలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్రంలో నరేంద్రమోదీ నాయకత్వంలో చట్టసభల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించినటువంటి కార్యక్రమం ఈ 200 మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా దేశ ప్రజలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న కార్యక్రమం అని భవిష్యత్తులో మహిళల కోట మరింత పెరిగే అవకాశం ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్పాట్ వ్యాల్యూయేషన్ కు సర్వర్ సమస్య

- ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పని చెయ్యని పరిస్థితి- మధ్యాహ్నం తర్వాత పనిచేసిన సర్వర్- పేపర్లు ఎక్కువ ఇవ్వడానికి అధికారులు ప్రయత్నం
- ఎక్కువ ఇస్తే చేయలేమని తేల్చి చెప్పిన ఏ.ఈ., సి.ఈ., స్పెషల్ అసిస్టెంట్లు
- స్పాట్ కు చుట్టపు చూపుగా వచ్చిన మెడికల్ సిబ్బంధ్ది - అధికారుల నిర్లక్ష్యమే కారణం

సర్వర్ సమస్యతో ట్యాబ్‌లో కుస్తీ పడుతున్న స్పెషల్ అసిస్టెంట్లు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

పదవ తరగతి స్పాట్ వ్యాల్యూయేషన్ కు సర్వర్ సమస్య ఏర్పడింది. శనివారం ఉదయం 7:30 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు లీప్ యాప్ ఓపెన్ చేయడానికి సర్వర్ పని చేయలేదు. ప్రతిరోజు మాదిరిగానే స్పాట్ డ్యూటీకి ఏఈ, సిఈ, స్పెషల్ అసిస్టెంట్లు స్పాట్ కేంద్రానికి వచ్చారు. వచ్చిన వెంటనే తమ మొబైల్, ట్యాబ్ లో ఎఫ్ ఆర్ ఎస్ వేయడానికి లీప్ యాప్ ను ఓపెన్ చేస్తే సర్వర్ సమస్యతో ఓపెన్ కాలేదు. చాలాసేపు కుస్తీపడ్డారు. అప్పుడు ఈ విషయాన్ని విద్యాశాఖ అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. టెక్నికల్ సిబ్బంది పరిశీలించారు. అయినా కూడా సర్వర్ సమస్యతో యాప్ ఓపెన్ కాలేదు. ఉదయం 10:30 గంటల తర్వాత పనిచేస్తాదని ఒకసారి, ఉదయం 11:30 గంటల తర్వాత పనిచేస్తాదని రెండోసారి, మధ్యాహ్నం 12:30 గంటల తర్వాత పనిచేస్తాదని మూడోసారి టెక్నికల్ సిబ్బంది గదిలోకి వచ్చి చెప్పడం జరిగింది. దీంతో ట్యాబ్ లో స్పాట్ వ్యాల్యూషన్ చేయాల్సిన స్పెషల్ అసిస్టెంట్లు భోజనానికి వెళ్లిపోయారు. ఏఈ, సిఈ లు మాత్రం అక్కడే ఉండి స్పాట్ వ్యాల్యూషన్ (మార్కులు వేశారు) చేశారు. మధ్యాహ్నం 12: 45 గంటలకు సర్వర్ పనిచేయడం జరిగింది. దీంతో స్పెషల్ అసిస్టెంట్లు ట్యాబ్ లో స్పాట్ వ్యాల్యూషన్ చేశారు.

అదనంగా పేపర్లు ఇవ్వడానికి ప్రయత్నం :

ఈనెల ఆరో తేదీ నుండి 15వ తేదీ వరకు స్పాట్ వ్యాల్యూషన్ ప్రక్రియ జరుగుతుంది. గతంలో మాదిరిగా కాకుండా ఈసారి స్పాట్ వ్యాల్యూషన్ ఆన్లైన్ పద్ధతిలో జరుగుతుంది. ఇందులో ఏమైనా తప్పులు జరిగితే బాధ్యుల పైన శాఖపరమైన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ పరీక్షలు విభాగం స్పష్టంగా తెలియజేసింది. ఈ నేపథ్యంలో అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశులు రోజుకి 40 పేపర్లతో పాటు అదనంగా 10 లేదా 20 ఇస్తామని చెప్పడంతో ఏఈ, సిఈ, స్పెషల్ అసిస్టెంట్లు ముక్కుమడిగా కలిసి ఏసి దగ్గరకు వచ్చి ఎక్కువ పేపర్లు ఇస్తే చెయ్యలేమని, ఇందులో ఏమైనా తప్పులు దొర్లితే చర్యలు తీసుకుంటామని మీరే చెబుతున్నారని, స్పాట్ వ్యాల్యూషన్ మ్యానువల్ గా కాకుండా ఆన్లైన్ పద్ధతిలో జరుగుతుందని, ఇలాంటి పరిస్థితుల్లో అదనంగా 10 లేదా 20 పేపర్లు ఇస్తే స్పాట్ వ్యాల్యూషన్ చేయడంలో తప్పులు దొర్లే అవకాశాలు ఉన్నాయని, అందువలన ఎక్కువ పేపర్లు వద్దు అని ఖరాఖండిగా చెప్పడం జరిగింది. ఇది విషయాన్ని ఇంచార్జ్ డీఈఓ శ్రీనివాసరావు కు చెప్పాలని ఏసి చెప్పడంతో అందరూ ఇన్చార్జి డీఈఓ దగ్గరికి వెళ్లి అదనంగా పేపర్లు వద్దు అని చెప్పడం జరిగింది. గడువులోపు స్పాట్ వ్యాల్యూషన్ పూర్తి చేయాలని ఉన్నతాధికారుల నుండి ఒత్తిడి ఉందని అధికారులు చెప్పినట్లు తెలిసింది. ఆఖరికి ఇన్చార్జి డీఈఓ అదనంగా పేపర్లు ఇవ్వము అని చెప్పడంతో వెళ్లిపోయారు.

అలా వచ్చి ఇలా వెళ్లిన మెడికల్ సిబ్బంది :

స్పాట్ వ్యాల్యూషన్ ప్రారంభమైనప్పటి నుండి పూర్తి అయ్యేంతవరకు స్పాట్ కేంద్రంలో మెడికల్ సిబ్బంది అవసరమయ్యే మందులతో ఉండాలని ప్రభుత్వ నిబంధన ఉంది. అయితే స్పాట్ వ్యాల్యూషన్ ప్రారంభమైన నాలుగు రోజుల వరకు స్పాట్ కేంద్రంలో మెడికల్ సిబ్బంది లేరు. ఇదే విషయంపైన మూడు రోజుల క్రితం వార్త దినపత్రికలో కథనం ప్రచురితం అయ్యింది. ఇందుకు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ స్పందించారు. వెంటనే స్పాట్ కేంద్రంలో మెడికల్ సిబ్బందిని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఏసిని ఆదేశించడం జరిగింది. దీంతో శుక్రవారం మెడికల్ సిబ్బంది స్పాట్ కేంద్రానికి వచ్చారు. అయితే శనివారం కనిపించలేదు. ఇలా వచ్చి అలా వెళ్ళిపోయారు. దీనిని విద్యాశాఖ అధికారులు కూడా గమనించకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి స్పాట్ ముగిసే వరకు మెడికల్ సిబ్బంది అవసరమయ్యే మందులతో ఉండేలా చర్యలు తీసుకోవాలని టీచర్లు కోరుతున్నారు.

విభిజీ రామ్ జీ ఉపాధి హామీ పథకం పేదలకు వరం

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పుట్టపర్తి టౌన్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకం పేద కూలీలకు గొప్ప వరమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి సాయి ఆరంభంలో శనివారం నియోజకవర్గంలోని వి బి జీ రాం జీ (ఉపాధి హామీ) పథకం ద్వారా పనిచేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందితో డ్వామా అధికారులు నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ సిబ్బంది బ్రాండ్ అంబాసిడర్లుగా పనిచేసి కూలీల సంఖ్యను పెంచాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ సిబ్బంది ఎంతో కీలకమని సూచించారు. గ్రామంలో కూలీల సంఖ్యను పెంచి మీ పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పాల్గొంటున్న కూలీల నమోదు హాజరు శాతాన్ని తప్పనిసరిగా ఆన్లైన్ చేసి సక్రమంగా వేతనాలు మంజూరు అయ్యేలా చూడాలని కోరారు. మీరు బాగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి మంత్రులు, ఎమ్మెల్యేలు పనితీరు ఆధారంగా నూతన టెక్నాలజీతో పనితీరును బేరీజు వేస్తూ ర్యాంకింగ్ వస్తోందన్నారు. నియోజకవర్గంలో ఉపాధి హామీ సిబ్బంది పనితీరు ఏమాత్రం సక్రమంగా లేదని దాన్ని మరింత మెరుగుపరచుకొని కూలీల సంఖ్య పెంచుకోవాలని సూచించారు. మాజీ మంత్రి మాట్లాడుతూ, ఉపాధి హామీ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఎంతో మేలు అన్నారు. నియోజవర్గంలో ప్రతి గ్రామంలో కూలీల సంఖ్య ఎక్కువ పెంచాలని సూచించారు. తక్కువ కూలీలు ఉన్న ఉపాధి హామీ సిబ్బంది పని తీరు మెరుగుపరుచుకోక పోతే మీరే తీవ్రంగా నష్టపోతారని హెచ్చరించారు. కూలీలకు ఎక్కువ పని దినాలు కల్పించి పేదలను ఆర్థికంగా ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపిడి రమేష్ బాబు, కూటమి పార్టీలకు చెందిన జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, గంగాధర్ నాయుడు, కృష్ణ ప్రసాద్ సురేష్ చౌదరి , అంబులెన్స్ రమేష్ నియోజకవర్గ ఉపాధి హామీ ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయండి

- అనుబంధ సంఘాల నేతలకు వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత సూచన

వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని సన్మానిస్తున్న పార్టీ నేతలు

అనంతపురం సిటీ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసే దిశగా పని చేయాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నేతలకు సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలలో నియమితులైన నేతలు శనివారం వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెకంరటమిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గుజ్జల నగేష్, రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ జాయింట్ సెక్రెటరీ రమేష్‌బాబు, జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీ రవికుమార్, సిటీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ సంగమేష్‌లు జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిలు కలిసి శాలువాలతో సన్మానించారు. తమను కమిటీలలో నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంరద్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రనజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. వైసిపి పాలనలో అన్ని వర్గాలలో మేలు చేకూరిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గానికి న్యాయం జరగడం లేదని గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి తేడాని ప్రజలకు వివరించాలని సూచించారు. అదే విధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నిల్లో పార్టీ గెలుపుకు పని చేయానలి సూచించారు. కార్యక్రమంలో వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, మాజీ కార్పోరేటర్ సంపంగి రామాంజినేయులు, ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే చిరంజీవి, పార్టీ నేతలు దివాంజి,నారాయణ, చెంద్రాయుడు, భారతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాశీవిశ్వేశ్వర కోదండరామాలయంకు రూ.లక్ష విరాళం

- మాజీ కార్పొరేటర్ నలబోలు శ్రీలక్ష్మీమధురాయల్

అనంతపురం ఏప్రిల్ 11 ప్రభాతవార్త

విరాళం అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ నలబోలు శ్రీలక్ష్మీమధురాయల్

నగరంలోని 40వ డివిజన్ మాజీ కార్పొరేటర్, టీడీపీ నాయకురాలు నలబోలు శ్రీలక్ష్మీమధురాయల్ జన్మదినాన్ని పురస్కరించుకొని 1వ రోడ్డులో ఉన్న శ్రీ కాశీవిశ్వేశ్వర కోదండ రామాలయం గుడి పునర్నిర్మాణానికి శనివారం రూ.లక్ష విరాళం కుటుంబసమేతంగా అందించారు.

జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దాం

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

తన కార్యాలయంలో జ్యోతిరావు పూలేకు పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

సమాజంలో సమానత్వం, అంటరానితనం నిర్మూలన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసా గించాలని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పిలుపునిచ్చారు. జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తన కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే సమాజంలో ఉన్న కులవివక్షను, అంటరానితనాన్ని నిర్మూలించేందుకు నిరంతరం పోరాడిన మహోన్నతవ్యక్తి అనికొనియాడారు. అలాగేమహిళల విద్యాభివృద్ధి, అణగారిన వర్గాల సాధికారత కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం ప్రజావేదికలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోయ లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.పాల్గొన్న నాయకులు జ్యోతిరావు పూలే జీవిత విశేషాలను వివరించి, ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

అభివృద్ధి జరగాలంటే 15 సంవత్సరాలు చంద్రబాబు సీఎం గా ఉండాలి : ఎమ్మెల్యే కాలవ

పూజల నిర్వహిస్తున్న ఎంపీ ఎమ్మెల్యే

కనేకల్లు ఏప్రిల్ 11 ప్రభాత వార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు శనివారం ప్రారంభించిన "ప్రగతి పండుగ" నియోజకవర్గంలో నూతన ఉత్తేజాన్ని నింపుతోంది. నేటి నుండి పది రోజుల పాటు భారీ స్థాయిలో జరగనున్న ఈ వేడుకలు నియోజకవర్గ అభివృద్ధికి ఒక దిక్సూచిగా నిలుస్తున్నాయి. కనేకల్లు మండల పరిధిలోని ఎన్ హనుమాపురం, సొల్లాపురం గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో జిల్లా ఎంపీ అంబిక లక్ష్మీ నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రతిరోజూ గ్రామాల్లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల సమక్షంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. రాయదుర్గం గడ్డపై ప్రగతి చక్రం మళ్లీ వేగంగా తిరుగుతోంది. గత ఐదేళ్ల స్తబ్దతను వీడి, అభివృద్ధి బాటలో పయనించేందుకు కాలవ శ్రీనివాసులు ఈ ఖిప్రగతి పండుగఖిను ఒక వేదికగా మలిచారు. పది రోజులపాటుసాగే ఈఉత్సవాల్లో రాష్ట్రస్థాయి నాయకులు, మంత్రులు భాగస్వాములు కావడం రాయదుర్గంపై ఉన్న ప్రత్యేక శ్రద్ధను చాటుతోంది. నియోజకవర్గ ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశంగా ప్రజా ప్రతినిధులు నేరుగా ప్రజల వద్దకు వచ్చి, వారి సమక్షంలోనే పనులు ప్రారంభించడం పట్ల స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. కాలవ శ్రీనివాసులు చేపట్టిన ఈ చొరవతో కనేకల్లులో అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది. ఈ పది రోజుల ప్రగతి పండుగ రాబోయే సువర్ణ యుగానికి ఒక బలమైన పునాదిలా శాశ్వతంగా నిలచిపోనుంది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు వన్నారెడ్డి, మోహన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు లాలేప్ప, కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ రాజు, నాగల్లీ రాజు, తిమ్మరాజు, బసవరాజు, నరేంద్ర, జయరామ్ చౌదరి, ఉమేష్, రఘు, శేసప్ప, వేణు,మల్లికార్జున, హనకనహల్ నాగార్జున, బిటి రమేష్. చాంద్ భాషా పాల్గొన్నారు.

అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే

శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

శింగనమల ఏప్రిల్ 11 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకై అహర్నిశలు కృషిచేసి, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి మహాత్మ జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ ం వ ౼ ౼ నీ య ౼ ఋ ల ని . సా వ ౼ జి క విప్లవకారుడు,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నగర పరిధిలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్

క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం ఏప్రిల్ 11 ప్రభాతవార్త

స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ప్రజలతో మాట్లాడి పారిశుధ్య నిర్వహణపై ఆరా తీస్తున్న కలెక్టర్, కమిషనర్

నగర పాలక సంస్థ పరిధిలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టడం నిర్వహిస్తుండగా నగరంలోని పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో జిల్లాకలెక్టర్ ఓ.ఆనంద్ ఆకస్మికంగా సమగ్రపరిశీలనచేశారు. శనివారంనగరంలోని వేణుగోపాల్ నగర్, గుత్తిరోడ్డు, చెరువుకట్టరోడ్డు, పాతూరు ,బస్టాండ్, నీరుగంట వీధి, శ్రీకంఠం సర్కిల్, తదితర ప్రాంతాల్లో శానిటేషన్ ప్రత్యేకడ్రైవ్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి మీరు స్థానికంగా ఉంటున్నారా, పరిశుభ్రత ఎలా ఉంది, గత నెల రోజుల కిందటి కంటే ఇప్పుడుశుభ్రత బాగుందా అంటూ ఆరా తీయగా, శానిటేషన్ బాగుందని ప్రజలు జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. నగర పాలక సంస్థలో 50 డివిజన్లు ఉండగా, ఈ ఏడాది మార్చి 11 నుంచి జూలై 18 వ తేదీ వరకు అన్ని డివిజన్ లలోనూ ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టడం జరుగుతోంది. ఇప్పటివరకు ఒకటి నుంచి 11వ డివిజన్ల వరకు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టడం జరగగా, ఆయా డివిజన్ లలో శానిటేషన్ డ్రైవ్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశిత సమయంలోగా ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టడం పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, ఇంచార్జి ఎంహెచ్ఓ నరసింహులు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు విజయ్ కుమార్, శివయ్య, పాల్గొన్నారు.

అమరావతి పేరిట లక్షల కోట్ల దోపిడీ.

జగన్‌ను టార్గెట్ చేస్తూ ట్రోలింగ్,అమరావతికి వ్యతిరేకం కాదు ఆ పేరిట మీరు చేస్తున్న దోపిడీకి వ్యతిరేకం అని జగన్ చెబుతున్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు సూచించిన తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి.

అనంతపురం రూరల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :

అమరావతి పేరుతో చంద్రబాబు ప్రభుత్వం లక్షలాది కోట్ల దోపిడీకి తెర తీసిందని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మండిపడ్డారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసినవిలేకరులసమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్గనైజ్డ్‌గా జరుగుతున్న క్రైమ్‌ను ప్రజల ముందు ఉంచుతున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ట్రోల్ చేస్తు,అనేక డైవర్షన్ టెక్నిక్‌లను ఉపయోగిస్తూ వివిధ మాధ్యమాలు, తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియాలో చంద్రబాబు ప్రభుత్వం చీప్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందన్నారు. అమరావతి పేరుతో విచ్చలవిడి దోపిడీకి స్కెచ్ వేశారు. ప్రశ్నించిన వైఎస్ జగన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై ట్రోల్ చేస్తున్నారని,ఇటీవల ఏబీఎన్ రాధాకృష్ణ వైఎస్సార్‌సీపీ శ్రేణులను ఉద్దేశించి చానల్‌లో చేసిన వ్యాఖ్యలు చూస్తే చంద్రబాబు అవసానదశ సమీపించిందా అని అనిపిస్తోంది.అమరావతి నిర్మించడానికి తాము వ్యతిరేకం కాదని అందులో మీరు చేస్తున్న దోపిడీకి వ్యతిరేకం అని జగన్ చెబుతున్నారు. కేంద్రీకృత అభివృద్ధి విధానానికి వ్యతిరేకం అని చెప్పా రు. ఇప్పటికే అభివృద్ధి చెందిన విశాఖ గురించి పట్టించు కోరు. కనీసం మచిలీపట్నం విజయవాడ, గుంటూరు కారిడార్ ఏరియాగా కలుపుకునే రాజధాని ప్రాంతంగా ప్రకటిస్తే అతితక్కువ ఖర్చుతో రాజధాని ఏర్పాటవుతుం దని సూచన ఇచ్చారుని అదే జరిగితే హైదరాబాద్ లాంటి మెట్రోపాలిటిన్ నగరంగా తీర్చిదిద్దుకోవచ్చన్నారు.అంతేకాని28గ్రామాలున్నఅమరావతి ప్రాంతంలో లక్ష కోట్లు ఖర్చు పెడుతున్నారు. 13 జిల్లాల ప్రజలు ఈ అప్పులు ఎందుకు కట్టాలి. తాము పన్నులు ఎందుకు చెల్లించాలని ప్రశ్నిస్తున్నారు. అమరావతికి ఇచ్చిన ప్రాధాన్యతను రాయలసీమ ప్రాజెక్టుల పూర్తికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో 10 వేల కోట్లుఖర్చు చేస్తేహంద్రీనీవాపూర్తవుతుంది, హెచ్‌ఎల్‌సీ మోడలైజేషన్ పూర్తవుతుంది. చంద్రబాబుకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే పోలవరం డైవర్షన్ వల్ల ఏపీఎగువ ప్రాంతాలకు కేటాయింపునకు అవకాశం ఉన్న 45 టీఎంసీల నీటిని హంద్రీనీవాగాలేరు,నగిరి వెలిగొండ ప్రాజెక్టులకు కేటాయింపులు చేయించి ఇందుకుడబ్బుకూడాఖర్చుకాదని హంద్రీనీవా నుంచి చిత్తూరు జిల్లాకు నీరు ఇచ్చే అవసరంలేకుండా గండికోట నుంచి గాలేరు,నగరి ద్వారా చిత్తూరు జిల్లాకు 20 టీఎంసీల నీటిని కేటాయిస్తూ వైఎస్ జగన్ తీసుకొచ్చిన స్కీంను పూర్తి చేస్తే ఆ 20 టీఎంసీల నీటిని కూడా ఉమ్మడి అనంతపురం కర్నూలు జిల్లాలకు మాత్రమే కేటాయించాలని,దాదాపు 2 వేలకోట్లుఖర్చుచేస్తేఈవనులుపూర్తవుతాయి.లైనింగ్ కారణంగాసమీపంలోని బోర్లన్నీ ఎండిపోయాయి ఇప్పటికైనా రైతులకు క్షమాపణలు చెప్పి వెంటనే పిల్లకాలవ నిర్మాణాలు చేపట్టలి, పేరూరు డ్యాంకు నీళ్లురాకుండా పరిటాలసునీతఅడ్డుకుంటోంది. డ్యాంలో నీళ్లు లేకచివరకుమీపంచాయతీలోనూ బోర్లుఎండిపోయాయి చిలకపలకలు చెప్పడంలో ఆమెకు ఆమే సాటి, జీడిపల్లి నుంచి పేరూరు డ్యాంకు నీళ్లు తెస్తామని చెబుతోంది. భూ సేకరణకు సంబంధించి 150 కోట్లలో ఒక రూపాయి కూడా నువ్వు తీసుకురాలేదని కాంట్రాక్టంకు చెల్లించాల్సిన బకాయిల్లో ఒక రూపాయి నువ్వు తెచ్చావా,నేను ఎంఎల్ఎ అయిన తర్వాత 60 శాతం పనులు పూర్తి చేయించా. 170 కోట్లు బిల్లులు చెల్లించామని,2024లోపు పనులు పూర్తయి ఈ కాలువ ద్వారా కూడా డ్యాంకు నీళ్లు తీసుకొస్తే ప్రకాష్‌రెడ్డికి మంచిపేరు వస్తుందని భయపడిఅప్పటికాంట్రాక్టర్‌ను బెదిరించిపనులుఆపించావని,ఈరోజు మళ్లీమీకాంట్రాక్టర్ తో పనులు చేయిస్తున్నావు.ఇప్పటికైనా కళ్లు తెరువు, రైతుల కష్టాలు చూడు, ఎండిపోయిన రైతులకుసాగు,తాగునీరులేకగ్రామాల్లో అల్లాడుతున్నారు. ఇప్పటికైనా గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి డ్యాంకు నీళ్లు తెచ్చేలా చూడలన్నారు. అలాగేతాగునీటికోసంపీఏబీఆర్‌నుంచిప్రారంభించిన పథకాన్ని కూడా పూర్తి చేయాలి,ప్రజలు మోనంగా ఉన్నారంటే అంగీకరమని కాదు తిగరబడేందుకు సన్నద్ధమవుతున్నారనేది గుర్తుపెట్టుకోండి.ఆపరిస్థితులను తెచ్చుకోకుండా పేరూరు డ్యాంకు వెంటనే నీటినివిడుదలచేయాలన్నారు.